

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 12 సెప్టెంబర్ 2026
పేజీలు : 21

# ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది



## భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు




# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంది

చరిత్రను వక్రీకరించడం జాతికి ద్రోహమే

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్

# అంగరంగ వైభవంగా భవాని మాత ఎల్లమ్మ తల్లి జాతర



భక్తిశ్రద్ధలతో గుట్టకు పోటెత్తిన భక్తకోటి.. భాజా బజంత్రీల నడుమ గుట్టెక్కిన భక్తజనం

పటిష్ఠ పోలీసు బందోబస్తు.. ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన జాతర ప్రాంగణం

## వివేకానంద పాఠశాల టీచర్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు



జన్నారం,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న బాణావత్ జ్యోతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య ల చేతుల మీదుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు రాలు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ సతీష్ గౌడ్, ఇంచార్జీ తిరుపతి గౌడ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ**

**ఎస్ఈ ఉత్తమ్ జాడే**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 ప్రజా జ్యోతి** విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించి 'జీరో యాక్సిడెంట్' లక్ష్యాన్ని సాధించేందుకు కుమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో సమగ్ర భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఉత్తమ్ జాడే తెలిపారు. వినియోగదారుల తో పాటు విద్యుత్ సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా జనవరి నుంచి ఇప్పటివరకు వదులుగా ఉన్న విద్యుత్ లైన్ల వద్ద 467 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంగిపోయిన, తుప్పుపట్టిన, బలహీనంగా ఉన్న 173 స్తంభాలను కొత్తవాటితో మార్చినట్లు వెల్లడించారు. పశువులు, రైతులకు ప్రమాదాలు జరగకుండా 24 ట్రాన్స్‌ఫార్మర్ గద్దెల ఎత్తును పెంచినట్లు చెప్పారు. పాత విద్యుత్ లైన్ల స్థానంలో 8,000 మీటర్ల మేర కొత్త లైన్లు ఏర్పాటు చేశామన్నారు.సరైన ఎర్తింగ్ లేని 129 ప్రాంతాలను గుర్తించి ఎర్తింగ్ వ్యవస్థను సరిచేసినట్లు తెలిపారు. ఫీడర్లలో ఇండక్షన్ ఏర్పడే అవకాశం ఉన్న 56 ప్రాంతాల్లో సాంకేతిక చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. రెండు వైపుల నుంచి విద్యుత్ సరఫరా జరిగే ప్రాంతాల్లో డేంజర్ బోర్డులు ఏర్పాటు చేసి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేసి స్థానిక లైన్ క్లియర్ (ఎల్‌సీ) సదుపాయం కల్పిస్తున్నట్లు ఎస్ఈ తెలిపారు. దీంతో మరమ్మతుల సమయంలో నిర్దిష్ట ప్రాంతానికే విద్యుత్ సరఫరా నిలిపివేసి సిబ్బంది భద్రతను పెంచడంతో పాటు అంతరాయ సమయాన్ని తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించడం, నిరంతర తనిఖీలు, సిబ్బందికి భద్రతా అవగాహన, నాణ్యతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఉత్తమ్ జాడే తెలిపారు. ప్రజలు విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. తెగిపోయిన లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ వైర్లు కనిపిస్తే తాకకుండా వెంటనే 1912 లేదా 18004250028 టోల్‌ఫ్రీ నంబర్లకు సమా చారం ఇవ్వాలని కోరారు. వినియోగదారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రమాద రహిత విద్యుత్ వ్యవస్థ కోసం చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కావాలంటే ఇదే వార్తకు సాక్షి తరహాలో మరింత పదునైన 3 ప్రధాన శీర్షికలు 2 సబ్‌హెడ్‌లు కూడా ఇస్తాను.

## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా గంట రాకేష్...



**మందమర్రి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి ):** పట్టణానికి చెందిన విద్యార్థి నాయకుడు గంట రాకేష్‌కు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యత లభించింది. రాష్ట్ర కమిటీని ప్రకటించిన సందర్భంగా రాకేష్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి, జాతీయ న్యాయ విభాగం సహ కన్వీనర్ అక్బర్ అందజేశారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న రాకేష్, తన సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూనే విద్యార్థి సంఘం కార్యకలాపాల్లో కొనసాగుతున్నారు. మందమర్రి నుంచి రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకోవడం పట్ల విద్యార్థులు, యువత లో ఆనందం వ్యక్తమైంది. రాకేష్‌కు పలువురు శుభా కాంక్షలు తెలిపారు.

## అడవుల పరిరక్షణలో అసువులు బాసిన వీరులకు ఘన నివాళులు



**జన్నారం,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి)** జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. అడవుల పరిరక్షణలో అసులు బాసిన అటవీశాఖ అధికారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఎఫ్ డి ఓ కార్యాలయం నుండి రేంజ్ అధికారులు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది వాచర్లతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల రక్షణ, వన్యప్రాణి సంరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. అడవుల పరిరక్షణలో అసువులు బాసిన వీరులకు నివాళులర్పించడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత ఏడాది లాభాలు, సీఎంపీఎఫ్ నిల్వలు తెలిపేదెప్పుడు..?

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ,సీఐటీయూ ఆగ్రహం



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** గత ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా సింగరేణి యాజమాన్యం సంస్థ లాభాలను, కార్మికుల కష్టార్జితంతో సీఎంపీఎఫ్‌లో జమవుతున్న నిధుల నిల్వలను వెల్లడించకపోవడంపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్మికుల జీతాల నుంచి ప్రతినెలా రికవరీ చేస్తున్న సీఎంపీఎఫ్ సొమ్మును సంస్థకు పంపుతున్నప్పటికీ, ఆ వివరాలను సీఎంపీఎఫ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం లేదని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ ఆరోపించారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ, సీఎంపీఎఫ్ అధికారులు సింగరేణి ప్రాంతాలకు పర్యటనకు వచ్చినప్పుడు ఈ విషయంపై యాజమాన్యాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఖాతాల్లో జమవుతున్న సీఎంపీఎఫ్ నిధుల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అందుబాటులో ఉంచకపోవడంతో కార్మికుల్లో గందరగోళం నెలకొందన్నారు. సీఎంపీఎఫ్ నిల్వల పూర్తి వివరాలను పోర్టల్‌లో అప్‌డేట్ చేయడంతో పాటు, ఆ వివరాలకు సంబంధించిన చిట్టీలను కార్మికులకు అందజేయాలని కోరారు. సీఎంపీఎఫ్ సమావేశాల్లో పాల్గొని కార్మికుల సమస్యలను ప్రశ్నించాల్సిన గుర్తింపు పొందిన సంఘాల నాయకులు కూడా ఈ అంశంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎంపీఎఫ్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి కార్మికుల ఖాతాల్లోని నిల్వ వివరాలను పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మరోవైపు గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ఐదు నెలలు గడిచినా యాజమాన్యం ఎందుకు వెల్లడించడం లేదని రాజేందర్ ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల్లో సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టిన నిధులతో ఏ మేరకు అభివృద్ధి పనులు చేపట్టారు, వాటి ద్వారా సంస్థకు ఎంత మేర లాభాలు పెరిగాయో కార్మికులకు వివరించాలని డిమాండ్ చేశారు. ఏరియాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పట్టించుకోకుండా గత వారం రోజులుగా గుర్తింపు సంఘం నాయకులు తాము చేసుకున్న అగ్రిమెంట్లపై గొప్పలు చెప్పుకుంటూ ఇతర సంఘాలపై ఎదురుదాడికి దిగుతున్నారని ఆరోపించారు. తాము చేసుకున్న ఒప్పందాలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో మాత్రం కార్మికులకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అగ్రిమెంట్ల అమలుపై స్పష్టమైన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ నాగవల్లి శ్రీధర్, దెబ్బటి శ్రీనివాసు, జుట్టు అజయ్, లవన్ కుమార్, బహూకర్లు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3--4న కోల్ ఇండియా ఉద్యోగుల పీఎల్ఆర్ పై కీలక నిర్ణయం....??

## అపెక్స్ జేసీసీ సమావేశంలో చర్చకు అవకాశం.. మూడు ప్రత్యామ్నాయాలపై సమాలోచనలు

## 11 వ జేబీసీసీ కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో స్టాండర్డైజేషన్ కమిటీ చట్టబద్ధతపై ప్రశ్నలు

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 2025--26 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన పీఎల్ఆర్ (పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్)/ఎక్స్‌గ్రేషియా నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. అక్టోబర్ 3--4 తేదీల్లో ప్రతిపాదిత కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సభ్యుల సమావేశంలో పీఎల్ఆర్‌పై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం . ఆగస్టు 3న జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో ఇద్దరు యూనియన్ ప్రతినిధులు పీఎల్ఆర్ నిర్ణయాన్ని స్టాండర్డైజేషన్ కమిటీకి బదులుగా అపెక్స్ కమిటీలోనే తీసుకోవాలని పట్టుబట్టినట్లు సమాచారం. ఈ అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సాంప్రదాయకంగా పీఎల్ఆర్ నిర్ణయం జేబీసీసీకి చెందిన స్టాండర్డైజేషన్ కమిటీలో ద్వైపాక్షిక చర్చల ద్వారా జరుగుతూ వచ్చింది. అయితే పారిశ్రామిక సంబంధాల కోడ్--2020 అమల్లోకి రావడం, దాని సెక్షన్--14 కింద కొత్త చర్చల వ్యవస్థ ఏర్పడటంతో పీఎల్ఆర్ నిర్ణయానికి సరైన వేదిక ఏదన్న అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సమావేశంలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మొదటి ప్రత్యామ్నాయం -- స్టాండర్డైజేషన్ కమిటీ: ఇప్పటివరకు పీఎల్ఆర్ నిర్ణయాలు ఈ కమిటీ ద్వారానే జరుగుతూ వచ్చాయి. అయితే 11 వ ఎన్‌సీడబ్ల్యూఏ కాలపరిమితి ముగియడం, పీఎల్ఆర్ ఎన్‌సీడబ్ల్యూఏ--11 లో భాగం కాకపోవడంతో ఈ కమిటీకి ప్రస్తుతం ఉన్న అధికారాలు, నిర్ణయం తీసుకునే చట్టబద్ధమైన హోదాపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండో ప్రత్యామ్నాయం -- సీఐఎల్ అపెక్స్ జేసీసీ: పీఎల్ఆర్ అంశాన్ని సీఐఎల్ అపెక్స్ జేసీసీ ముందు సంప్రదింపుల కోసం ఉంచి, కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకున్న అనంతరం తగిన స్థాయిలో నిర్ణయం తీసుకోవడం. అయితే ఈ విధానాన్ని పారిశ్రామిక సంబంధాల కోడ్ సెక్షన్--14 కింద చర్చల యూనియన్‌కు ప్రత్యామ్నాయంగా కాకుండా, నిర్ణయానికి ముందు సంప్రదింపుల వేదికగానే ఉపయోగించనున్నట్లు స్పష్టమైనట్లు తెలుస్తోంది. 2016--17లో కూడా పీఎల్ఆర్ అంశంపై అపెక్స్ జేసీసీలో చర్చ జరిగినట్లు సమాచారం. మూడో ప్రత్యామ్నాయం -- కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రత్యేక సమావేశం: జేబీసీసీలో సాంప్రదాయకంగా నిర్వహించే కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేవలం 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పీఎల్ఆర్ కోసం మధ్యంతర ఏర్పాటుగా నిర్ణయం తీసుకోవడం.




గతంలో 2021--22, 2022--23 సంవత్సరాల పీఎల్ఆర్ విషయంలోనూ ఇదే తరహా విధానాన్ని అనుసరించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, 11వ జేబీసీసీఐ కాలపరిమితి ముగిసినందున పీఎల్ఆర్ నిర్ణయం కోసం స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించలేమని కొందరు కమిటీ సభ్యులు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇదే అంశంపై మరో కీలక ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. 11వ జేబీసీసీఐ కాలపరిమితి ముగిసినందున స్టాండర్డైజేషన్ కమిటీకి చట్టబద్ధత లేదని భావిస్తే, అదే కమిటీ పరిధిలోని 'మిగులు క్వార్టర్ల ఉపయోగం'పై ఏర్పాటైన సబ్-కమిటీ సమావేశం సెప్టెంబర్ 10న ఏ ప్రాతిపదికన జరిగిందన్న ప్రశ్న తలెత్తుతోంది. ఏ3ఏ కమిటీకి చట్టబద్ధత లేదన్న వాదన పీఎల్ఆర్ అంశానికే పరిమితమా? లేక అదే పరిధిలోని ఇతర సబ్-కమిటీలు నిర్వహించిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలపైనా ప్రభావం ఉంటుందా? అనే చర్చ ఉద్యోగ, కార్మిక వర్గాల్లో మొదలు అయింది .ఈ నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం సాంప్రదాయక స్టాండర్డైజేషన్ కమిటీ విధానాన్నే కొనసాగిస్తుందా? సీఐఎల్ అపెక్స్ జేసీసీని కేవలం సంప్రదింపుల వేదికగా ఉపయోగిస్తుందా? లేక కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రత్యేక సమావేశం ద్వారా 2025--26 పీఎల్ఆర్‌కు మధ్యంతర పరిష్కారం చూపుతుందా? అన్నది అక్టోబర్ 3--4 తేదీల్లో జరిగే ప్రతిపాదిత సమావేశంపై ఆసక్తిని రేకెత్తిస్తున్నది .

# మట్టి గణపతులను ప్రోత్సహించాలి



మంచిర్యాల జిల్లా కుమ్మర సంఘం ప్రతినిధులు

మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌లకు వినతి

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రోత్సహించాలని మంచిర్యాల జిల్లా కుమ్మర సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌లను కుమ్మర సంఘం ప్రతినిధులు కలిసి మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి గణపతులను పూజించేలా ప్రోత్సహించాలని వారు కోరారు. కుమ్మర సంఘం విజ్ఞప్తికి స్పందించిన మేయర్, కమిషనర్‌లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాధరి తిరుపతి, రాష్ట్ర ఉపాధ్య క్షులు నాంపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు శనిగారపు తిరుపతి, గంగాధరి గంగన్న, కొడిమ్యాల ధర్మయ్య, సర్జన లింగమూర్తి, కటికనపల్లి సంతోష్, వేనంకి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి కడుపులో చిక్కుకున్న నాణెం

--ఎండోస్కోపీతో బాలుడికి ఉపశమనం





**మంచిర్యాలరూరల్ సెప్టెంబర్11 (ప్రజాజ్యోతి)** బాలుడు ఆడుకుంటూ అనుకోకుండా రూ.5 నాణెం మింగిన ఆరేళ్ల బాలుడికి మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌లో వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు. కోటపల్లి మండలం పిన్నారం గ్రామానికి చెందిన శివ అనే ఆరేళ్ల బాలుడు ఆడుకుంటున్న సమయంలో నోట్లో పెట్టుకున్న రూ.5 నాణెం అనుకోకుండా మింగాడు.నాణెం బయటకు రాకపోవడం తో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌ను సంప్రదించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం డాక్టర్ నవీన్ ఆడెపు ఎండోస్కోపీ ద్వారా బాలుడి జీర్ణాశయంలో చిక్కుకున్న నాణాన్ని విజయవంతంగా బయటకు తీశారు. దీంతో బాలుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణెం తొలగిపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.చిన్నారులు ఆడుకునే సమయంలో నాణేలు, చిన్న వస్తువులను నోట్లో పెట్టుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

## కబడ్డీ పోటీల్లో ఆర్‌కే-7 గ్రూప్ విజయం

రన్నర్స్‌గా ఆర్‌కే-5 గ్రూప్



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ప్రగతి స్టేడియంలో 2026--27 వార్షిక క్రీడల్లో భాగంగా శుక్రవారం కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో ఆర్‌కే-7 గ్రూప్ జట్టు విజేతగా నిలువగా, ఆర్‌కే-5 గ్రూప్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మొదటి మ్యాచ్‌లో అదర్స్ గ్రూప్‌తో ఆర్‌కే-5 గ్రూప్ జట్టు తలపడగా, 34--17 స్కోర్‌తో ఆర్‌కే-5 గ్రూప్ విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఆర్‌కే-7 గ్రూప్, ఎస్‌ఆర్‌పీ-3 గ్రూప్ జట్లు తలపడగా, 26--16 స్కోర్‌తో ఆర్‌కే-7 గ్రూప్ జట్టు విజయం సాధించింది.ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌కే-5, ఆర్‌కే-7 గ్రూప్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఇరు జట్లు అద్భు తమైన ప్రతిభ కనబరిచినప్పటికీ చివరకు 33--31 స్కోర్‌తో ఆర్‌కే-7 గ్రూప్ జట్టు విజేతగా నిలిచింది. ఆర్‌కే-5 గ్రూప్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. శని, ఆదివారాల్లో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి పాల్ సృజన్ సారథ్యంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, కో-ఆర్డినేటర్ తోట సురేష్, జనరల్ కెప్టెన్ సకినాల నర్సయ్యల పర్యవేక్షణలో కబడ్డీ పోటీలు జరిగాయి.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా విద్యాధికారి అంజయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు అధ్యాపకులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. జన్నారం కళాశాలలో 8 సంవత్సరాలు పని చేశానని, నేను పనిచేస్తున్న సమయంలోనే స్టేట్ సెకండ్ ర్యాంక్ వచ్చిందని అప్పటి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం,లక్షెటిపేట్ కళాశాలల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్, లక్ష్మణరావు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన 18 మంది





**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఏకే ఫౌండేషన్ లయన్ లత జెట్టి సెప్టెంబర్ 14 న పుట్టిన రోజును పురస్కరించుకుని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కోసం మంచిర్యాల హైటెక్ సిటీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 18 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా లయన్ లత జెట్టి మాట్లాడుతూ, తాను ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా ఒకసారి రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇకపై ప్రజల సహకారంతో సంవత్సరానికి రెండుసార్లు రక్తదాన శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరమని, రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో గిగ్ ఫిట్నెస్ సెంటర్‌కు చెందిన నాగ మల్లేశ్వరరావు, రాజేష్ ఖన్నా, సాయికిరణ్, సత్యజిత్ రెడ్డి, అనిల్, పవన్ కుమార్, వెంకటేశ్వరరావు, సంజీవ్, రాజశేఖర్, ప్రవీణ్, ఫేత్ శ్రీనివాస్, చైతన్య, నాగరాజు, రంజిత్ కుమార్, కృపాకర్, సంతోష్ కుమార్, అరవింద్ అగర్వాల్ తదితరులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ లత జెట్టి, లయన్ శ్రీనివాస్ రావు, లయన్ వెంకటేశ్వర్లు, లయన్ సత్యపాల్, లయన్ డాక్టర్ నరేష్, రెడ్‌క్రాస్ సిబ్బంది ప్రణయ్, శిరీష, హైటెక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నర్సింగ్



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు జె. నర్సింగ్‌ను మంచిర్యాల జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు .తనపై నమ్మకంతో టీపీసీసీ ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్‌గా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్‌లకు జె. నర్సింగ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అగ్ర నాయకులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలోని వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని ఏనాడూ వమ్ము చేయకుండా, పార్టీ ఆదేశాల మేరకు ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నర్సింగ్ తెలిపారు. ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నానని, భవిష్యత్తులో కూడా ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు .కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు మరింత పటిష్టంగా నిర్మించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ జె. నర్సింగ్ తెలిపారు.

# “మేము చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి.. మీరు చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి”

### గత 11 ఏళ్ల టిబిజికేఎస్ పాలనలో చేసిన అగ్రిమెంట్ల లెక్కలు చెప్పాలి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ , ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సవాల్

### నాటి నుంచి నేటి వరకు అగ్రిమెంట్లు చేయించే బాధ్యత మాదే.. వాటిని అమలు చేసే బాధ్యత కూడా మాదే



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** “మేము చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి.. మీరు చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి” అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఇతర కార్మిక సంఘాల నాయకులకు సవాల్ విసిరారు. కార్మికుల కోసం ఏఐటీయూసీ సాధించిన అగ్రిమెంట్లను అమలు చేయించే బాధ్యత కూడా ఏఐటీయూసీదేనని శుక్రవారం స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కార్మికుల కోసం ఏఐటీయూసీ సాధించిన అగ్రిమెంట్లను చూసి కొన్ని కార్మిక సంఘాల నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. విమర్శలు చేసే ముందు ఏఐటీయూసీ సాధించిన అగ్రిమెంట్లను పరిశీలించాలని సూచించారు. “మేము కార్మికుల కోసం సాధించిన అగ్రిమెంట్లతో వస్తాం.. మీరు చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి” అని మరోసారి సవాల్ చేశారు. 11 డివిజన్లలో ఎక్కడైనా, ఏ తేదీనైనా, ఏ ప్రదేశంలోనైనా న్యాయ నిపుణులు, న్యాయవాదులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులను సాక్షులుగా ఉంచి బహిరంగ చర్చకు ఏఐటీయూసీ సిద్ధంగా ఉందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ఆర్జించిన లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులకు ఇప్పించేందుకు యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చించి కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల శ్రమతో సంస్థకు వచ్చిన లాభాల్లో న్యాయమైన వాటా దక్కేలా ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈపీ ఆపరేటర్ల సమస్యపై కూడా ఏఐటీయూసీ చేసిన పోరాటం ఫలితంగా యాజమాన్యం సానుకూలంగా స్పందించిందన్నారు. 1,ఫిబ్రవరి ,2026 నుంచి దే-విధులకు సాధారణ అర్హత లేకపోయినప్పటికీ, యాజమాన్యం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి 61 మంది ఈపీ ఆపరేటర్లతో విధులు నిర్వహింపజేసిందని తెలిపారు. కార్మికుల సీనియారిటీ, అర్హతలను పరిగణనలోకి తీసుకొని ఈపీ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు.అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా సమన్యాయం కల్పించే అంశంలో కూడా ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తోందన్నారు. అర్హత కలిగిన కార్మికులకు ప్రాధాన్యత కల్పించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందన్నారు. గత 11 ఏళ్ల టిబిజికేఎస్ పాలనలో చేసిన అగ్రిమెంట్ల లెక్కలు చెప్పాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా ఏఐటీయూసీ చేసిన పోరాటాలు, సాధించిన విజయాల లెక్కలను తాము చెబుతామని అన్నారు. కార్మిక సంఘాల నాయకులంతా ముందుకు వచ్చి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కోరారు. ఏఐటీయూసీ ఇచ్చిన నోటీసుల అనంతరం యాజమాన్యంతో జరిగిన చర్చలు, నిరంతర పోరాటాల ఫలితంగానే కార్మికులకు ప్రయోజనం చేకూర్చే పలు కీలక అగ్రిమెంట్లు, సానుకూల నిర్ణయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. పర్క్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించేలా నిర్ణయం, సర్వీసులో సహజ మరణం పొందిన ఉద్యోగి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం, ప్రతి నెలా మెడికల్ బిల్లుల పరిమితి పెంపు, వాస్తవ లాభాల ప్రకటన, ట్రాన్స్‌ఫర్ నిబంధనల్లో మార్పులు, సీనియర్ మైనింగ్ సిబ్బందికి ప్రమోషన్లు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ అటెండెన్స్ నిబంధనల మార్పు, సీబీఎస్ఈ సిలబస్, కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ, డిపెండెంట్ ఉద్యోగాలు, ఖాళీ పోస్టుల భర్తీ, క్యాడర్ స్కీమ్‌తో పాటు కార్మికుల ఇతర సమస్యలపై మొత్తం 24 ప్రధాన డిమాండ్లకు సంబంధించి అగ్రిమెంట్లు, సానుకూల నిర్ణయాలు సాధించామన్నారు. నాటి నుంచి నేటి వరకు కార్మికుల కోసం అగ్రిమెంట్లు చేయించే బాధ్యత ఏఐటీయూసీదేనని, వాటిని అమలు చేయించే బాధ్యత కూడా తమదేనని సీతారామయ్య స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని, సంస్థ లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా దక్కే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# బ్యాంకుల బంద్ విజయవంతం

## మంచిర్యాలలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె- భారీ ర్యాలీ




**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా చేపట్టిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతమైంది. మంచిర్యాల పట్టణంలోనూ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొనడంతో బ్యాంకింగ్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో బ్యాంకుల కార్యకలాపాలు స్తంభించాయి. మంచిర్యాల ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ నుంచి బ్యాంకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని, పెన్షన్‌ను సవరించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం, బ్యాంకుల యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కాగా, బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టనున్న విషయం పలువురు సామాన్య వినియోగదారులకు ముందస్తుగా తెలియకపోవడంతో వారు బ్యాంకుల వద్దకు వచ్చి ఇబ్బందులకు గురయ్యారు. నగదు లావాదేవీలు, చెక్కులు, ఇతర బ్యాంకింగ్ పనుల కోసం వచ్చిన ఖాతాదారులు బ్యాంకులు మూసి ఉండటంతో నిరాశతో వెనుదిరిగారు. మరోవైపు శనివారం రెండో శనివారం సెలవు, ఆదివారం సాధారణ సెలవు, సోమవారం వినాయక చవితి సందర్భంగా సెలవు ఉండటంతో బ్యాంకింగ్ సేవలకు వరుసగా నాలుగు రోజుల పాటు అంతరాయం ఏర్పడనుంది. దీంతో అత్యవసర బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించాల్సిన ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అయితే ఏటీఎం, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి.

# ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద నిల్వల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద నిల్వల పంపిణీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎ.సి.ఎస్.ఓ.తో కలిసి ఎం.ఎల్.ఎస్. పాయింట్ల ఇన్‌చార్జ్‌లు, డి.ఈ.ఓ.లు, స్టేజ్--1, స్టేజ్--2 గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద అందుబాటులో ఉన్న నిల్వలను నిర్ణీత సమయంలోగా పంపిణీ చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. స్టాక్ తరలింపులో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేజ్--1, స్టేజ్--2 గుత్తేదారులు అవసరానికి అనుగుణంగా తగినన్ని వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకుని, అందుబాటులో ఉన్న నిల్వలను సకాలంలో తరలించాలని తెలిపారు. నిల్వల తరలింపు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల హక్కుల కోసం ఐక్య పోరాటం

మండల బాధ్యతలు చేపట్టిన వేణు, కిషోర్‌కు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ , సెప్టెంబరు 11 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, వారి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతామని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు గులాం జావిద్ అన్నారు. తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం కుమురం భీం ఆసిఫాబాద్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొమరం వేణు, కార్యనిర్వాహక సభ్యుడిగా జాబరి కిషోర్ నియమితులైన సందర్భంగా శుక్రవారం రాజంపేట గ్రామపంచాయతీలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గులాం జావిద్ మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామాల్లో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వారికి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు హక్కుల సాధనకు ఫోరం అండగా నిలుస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొమరం వేణు, జాబరి కిషోర్ మండలంలోని వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి చురుగ్గా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో రాజంపేట సర్పంచ్ బుర్రా పోచయ్య, ఎంపీడీవో, ఏపీవో, ఈసీ, టీఏ అధికారులు, వార్డు సభ్యురాలు బుర్రా నిర్మల, కొమరం వేణు, జాబరి కిషోర్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, బిల్ కలెక్టర్ నాగేంద్ర, జూనియర్ అసిస్టెంట్ అనుమాండ్ల సంతోష్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్‌గా ప్రవీణ్ కుమార్.



**మందమర్రి, సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి ):** బీజేపీ ఎండోమెంట్ సెల్ మంచిర్యాల జిల్లా కన్వీనర్‌గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సూచనల మేరకు, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కొండమీది మల్లేశం సమన్వయంతో ప్రవీణ్ కుమార్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎండోమెంట్ సెల్‌ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం తో పాటు దేవాలయాలు, ధార్మిక సంస్థలు, ధార్మిక కార్యక్రమాల కు సంబంధించిన అంశాలపై పనిచేయాలని పార్టీ నాయకత్వం సూచించింది. మండల, అసెంబ్లీ నియోజకవర్గ, గ్రామస్థాయి కమిటీలను సమన్వయం చేసుకుంటూ సెల్ కార్యకలాపాలను విస్తరించాలని కోరింది.

## భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా స్వాగత వేదిక ఏర్పాటు చేయాలి

**వినాయక నిమజ్జన రథాలకు ఆటంకం లేకుండా చూడాలి**

**మంచిర్యాల కార్పొరేషన్ మేయర్, కమిషనర్ లకు హిందూ ఉత్సవ సమితి వినతి**



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నవరాత్రులు పూజలందుకున్న గణనాథుల నిమజ్జనానికి తరలివెళ్లే రథాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు దేగ రవీందర్, కర్ణకంటి రవీందర్ లు కోరారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కమిషనర్ జి.అన్వేష్ లను వారి కార్యాలయాల్లో స్వయంగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. పట్టణంలోని రహదారులు గుంతలమయంగా మారడంతో వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. నిమజ్జన రథాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా రహదారుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అనంత పద్మనాభ చతుర్ధి సందర్భంగా నిమజ్జనానికి తరలివచ్చే గణనాథులకు ముకురాం చౌరస్తాలో మున్సిపల్ సహకారంతో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం మార్కెట్ ప్రాంతంలోని రహదారులు అధ్వానంగా ఉండటంతో గణనాథుల రథాలు ముకురాం చౌరస్తాకు చేరుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, భక్తిశ్రద్ధలకు భంగం వాటిల్లకుండా స్వాగత వేదికను హనుమాన్ చౌరస్తా (ఐబీ) మున్సిపల్ కమాన్ వద్దకు మార్చాలని కోరారు. నిమజ్జనం కోసం తరలివచ్చే గణనాథులకు ఘనంగా స్వాగతం పలికేలా తగిన ఏర్పాట్లు చేయాలని, ఇందుకు మున్సిపల్ అధికారులు సహకరించాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భవాని మాత, ఎల్లమ్మ తల్లి గుట్ట జాతర

**ప్రజలపై ప్రేమ, భక్తులపై శ్రద్ధా చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రేమించే జన హృదయ నేత మహా నాయకుడు:సర్పంచ్ బాపూజీ**

**భక్తజన సందోహంతో మార్మోగిన గుట్టంభాజా బజంత్రీల నడుమ గుట్టెక్కిన భక్తులు.. అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు**

**తొలి సర్పంచ్‌గా బాపూజీ మొహార్లే జాతరను ఘనంగా నిర్వహించిన మొహార్లే బాపూజీ తల్లి మనసులో స్థిరస్థాయిగా భక్తి చాటుకున్నా సర్పంచ్ మొహార్లే బాపూజీ**

**పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా సాగిన జాతర సర్పంచ్ బాపూజీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు రమణీయంగా**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ పరిధిలోని సరండి గ్రామ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన భవాని మాత, ఎల్లమ్మ తల్లి గుట్ట జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా, బ్రహ్మోత్సవాన్ని తలపించే రీతిలో ఘనంగా జరిగింది. పోలాల అమావాస్య మరుసటి రోజున ప్రతి ఏటా నిర్వహించే ఈ జాతరకు ఈసారి భక్తులు తండోపతండాలుగా తరలిరావడంతో గుట్ట పరిసర ప్రాంతం మొత్తం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రాక కొనసాగడంతో సరండి గ్రామంలో ఎటుచూసినా పండుగ వాతావరణమే కనిపించింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. కొందరు కాలినడకన, మరికొందరు వాహనాల్లో చేరుకుని గుట్ట దిగువకు చేరుకున్నారు. అక్కడి నుంచి భక్తిశ్రద్ధలతో గుట్టపైకి చేరుకుని భవాని మాత, ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**భాజా బజంత్రీల నడుమ గుట్టెక్కిన భక్తులు**

జాతర సందర్భంగా భాజా బజంత్రీల మోతతో గుట్ట పరిసరాలు మార్మోగాయి. భక్తుల నామస్మరణలు, మంగళవాయిద్యాలు, పూజా కార్యక్రమాలతో గుట్టపై ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు ఉత్సాహంగా గుట్ట ఎక్కుతూ అమ్మవార్లను దర్శించుకున్న తీరు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేకంగా భాజా బజంత్రీల నడుమ భవాని మాత గుట్టను ఎక్కే ఘట్టం జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుట్టపైకి పెద్ద సంఖ్యలో భక్తులు ఒకేసారి చేరుకుంటుండటంతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కుటుంబ సభ్యులతో కలిసి గుట్టపైకి చేరుకుని అమ్మవార్లను దర్శించుకోవడం కనిపించింది.

**ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది జాతర**

ప్రతి ఏడాది భవాని మాత, ఎల్లమ్మ తల్లి గుట్ట జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నప్పటికీ ఈ ఏడాది భక్తుల స్పందన మరింత పెరిగింది. ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో జాతర మరింత వైభవంగా సాగింది. జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, గుట్ట దిగువ ప్రాంతం నుంచి గుట్టపై వరకు భక్తుల సందడి కనిపించింది. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ భక్తులు పూజలు నిర్వహించారు. గ్రామస్థులు మాట్లాడుతూ.. ఈ ఏడాది జాతరకు వచ్చిన భక్తుల సంఖ్య చూసి ఆనందంగా ఉందన్నారు. గతంలో కంటే ఈసారి జాతర మరింత ఘనంగా జరిగిందని తెలిపారు. భక్తుల రాకతో బోడగుట్ట ఆధ్యాత్మిక క్షేత్రంలా కళకళలాడిందన్నారు.

**తొలి సర్పంచ్‌గా బాపూజీ మొహార్లే జాతర..వైభోగమే**

**బాపూజీ ప్రత్యేక శ్రద్ధ**

సరండి గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా మొహార్లే బాపూజీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జరిగిన భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతర కావడంతో గ్రామస్థుల్లో కూడా ప్రత్యేక ఆసక్తి నెలకొంది. సర్పంచ్‌గా తన తొలి జాతరను ఘనంగా నిర్వహించేందుకు బాపూజీ ప్రారంభం నుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతరకు ముందుగానే ఏర్పాట్లను పరిశీలిస్తూ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతర ప్రాంగణంలో పరిశుభ్రత, భక్తులకు అవసరమైన సౌకర్యాలు,



రాకపోకలు, వాహనాల నిర్వహణ తదితర అంశాలను పర్యవేక్షించారు. జాతర రోజు కూడా భక్తుల సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ మొహార్లే బాపూజీ మాట్లాడుతూ.. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా నిర్వహించిన గుట్ట జాతరకు ఇంతటి భారీగా భక్తులు తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లిపై భక్తులకు ఉన్న అపారమైన విశ్వాసానికి ఈ జాతరకు తరలివచ్చిన భక్తజనమే నిదర్శనమన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేలా పంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపట్టామని చెప్పారు. గ్రామస్థులు, యువత, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఇంత ఘనంగా జరిగిందన్నారు. భవిష్యత్‌లో గుట్ట జాతర మరింత వైభవంగా నిర్వహించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని బాపూజీ తెలిపారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు సరండి గ్రామ ప్రజలతో పాటు జాతరకు వచ్చిన ప్రతి కుటుంబంపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**పటిష్ఠ బందోబస్తు.. అప్రమత్తమైన పోలీసులు**

జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. జాతర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గుట్టకు వెళ్లే మార్గాలు, భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జాతర ప్రాంగణంలో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సూచనలు చేస్తూ రద్దీని క్రమబద్ధీకరించారు. వాహనాలను క్రమపద్ధతిలో నిలిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు గుట్టపైకి వెళ్లే భక్తుల రాకపోకలను పర్యవేక్షించారు. దీంతో జాతర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగింది. సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ.. గుట్ట జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని ముందుగానే అంచనా వేసి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. జాతర ప్రాంగణంతో పాటు భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాహనాల రద్దీని నియంత్రిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. జాతర ప్రశాంతంగా జరగడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం, నిర్వాహకులు, గ్రామస్థులు పోలీసులకు సహకరించారని సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుట్టపైకి వెళ్లే సమయంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలని, పోలీసు సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ



అవసరమైన ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించామని తెలిపారు. జాతర ప్రశాంతంగా ముగియడానికి భక్తులు, గ్రామస్థులు అందించిన సహకారం అభినందనీయమని ఎస్సై మహేందర్ పేర్కొన్నారు.

**గ్రామపంచాయతీ ఏర్పాట్లపై భక్తుల హర్షం**

జాతరకు వచ్చిన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. జాతర ప్రాంగణం పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, భక్తుల రాకపోకలు, వాహనాల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై దృష్టి సారించారు.పంచాయతీ సిబ్బంది జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు విధుల్లో ఉండి భక్తులకు అవసరమైన సహకారం అందించారు. గ్రామ యువత కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భక్తులకు సహకరించింది. సర్పంచ్ బాపూజీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు సక్రమంగా ఉండటంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవార్లను దర్శించుకున్నారని గ్రామస్థులు తెలిపారు.

**గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక సందడి**

జాతర సందర్భంగా సరండి గ్రామం మొత్తం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. భక్తుల రాకతో గ్రామంలోని ప్రధాన మార్గాలు, గుట్టకు వెళ్లే దారులు సందడిగా మారాయి. భక్తుల నామస్మరణలు, భాజా బజంత్రీల శబ్దాలతో బోడగుట్ట పరిసరాలు మార్మోగాయి. అమ్మవార్ల దర్శనం కోసం వచ్చిన భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తమ మొక్కులు చెల్లించుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు. చిన్నారులతో వచ్చిన కుటుంబాలు కూడా జాతరలో ప్రత్యేకంగా సందడి చేశాయి.

**ఐక్యతకు ప్రతీకగా జాతర**

భవాని మాత, ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గ్రామస్థుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. జాతర ఏర్పాట్లలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి సహకరించారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, యువత, స్థానికులు కలిసి పనిచేశారు.జాతర విజయవంతంగా ముగియడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున జాతర నిర్వహించాలని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. పోలాల అమావాస్య మరుసటి రోజున ప్రతి ఏటా జరిగే ఈ జాతర భవిష్యత్‌లో మరింత ప్రాచుర్యం పొందుతుందని, వివిధ ప్రాంతాల నుంచి మరింత పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి దీవెనలతో సరండి గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు, గ్రామస్థులు కోరుకున్నారు. ఈ ఏడాది జాతరలో కనిపించిన భక్తుల తాకిడి, భాజా బజంత్రీల నడుమ గుట్టెక్కిన భక్తుల సందడి, అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం బోడగుట్ట జాతర వైభవాన్ని మరింత పెంచాయి.జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.

# బీసీల లెక్క తేల్చాల్సిందే!

**సమగ్ర కులగణనతోనే హక్కులు.. అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ పోరాట దీక్ష**

**బీసీల న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం: అజ్మీరా శ్యామ్ నాయక్**

**న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు: రూప్నర్ రమేష్**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 ప్రజా జ్యోతి** బీసీల న్యాయమైన హక్కుల సాధనకు సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ధర్మ పోరాట దీక్షకు భారీ స్పందన లభించింది. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల్లో తగిన వాటా కల్పించాలనే డిమాండ్‌తో నిర్వహించిన ఈ దీక్షకు వివిధ బీసీ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బీసీల హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**జనాభా లెక్కలు స్పష్టంగా ఉంటేనే న్యాయం**

అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో బీసీలు అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ, జనాభాకు అనుగుణంగా తమకు రావాల్సిన హక్కులు, అవకాశాలు పూర్తిస్థాయిలో దక్కడం లేదన్నారు. బీసీల జనాభా గణాంకాలు కచ్చితంగా తెలితేనే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ రంగాల్లో జనాభా ప్రాతిపదికన న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో దానిని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో ప్రతి బీసీ కుటుంబాన్ని సమగ్రంగా లెక్కించాలని డిమాండ్ చేశారు. ప్రతి కులాన్ని ప్రత్యేకంగా నమోదు చేసి, కచ్చితమైన గణాంకాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు.బీసీల కోసం కులగణనలో ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని కోరారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమానికి సంఘాలు, యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**న్యాయం జరిగే వరకు ఉద్యమం**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ మాట్లాడు తూ.. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగు తుందని స్పష్టం చేశారు. బీసీల జనాభాను కచ్చితంగా లెక్కించకుం డా, కులగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయకుండా ప్రక్రియ చేపడితే భవిష్యత్తులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు, విద్యా--ఉద్యోగ అవకాశాలు, రాజకీ య ప్రాతినిధ్యం, సంక్షేమ ఫలాలు జనాభా ప్రాతిపదికన అందా లంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని అన్నారు. ప్రతి బీసీ కుటుం బాన్ని ప్రత్యేకంగా లెక్కించి, ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు కోడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ధర్మ పోరాట దీక్ష కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదని, బీసీల భవిష్యత్తు కోసం సాగుతున్న ఉద్యమానికి ఇది బలమైన ప్రారంభమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రూప్నర్ రమేష్ హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీసీ సంఘాలు, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, రైతుల ను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. బీసీల హక్కుల సాధన కోసం జరిగే ప్రతి పోరాటానికి ప్రజల మద్దతు కూడగడతామని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగొండ కేశవరావు, ఏఎంసీ చైర్మన్ ఇరుకుల మంగ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడకు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహు కుమార్, ఖమన్ ఉపసర్పంచ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేష్, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, మాలి సంఘం నాయకుడు శంకర్, బీసీ నాయకులు హనుమండ్ల శ్రీకాంత్, వనం మధుకర్, షేక్ అసద్, దూడల అశోక్, సంతోష్, కాశయ్య, వెంకన్న, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని, సమగ్ర కులగణన సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంది










**చరిత్రను వక్రీకరించడం జాతికి ద్రోహమే**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్**

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ మహత్తర సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించడం జాతికి ద్రోహం చేయడమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన భారీ ప్రదర్శనలో పాల్గొని ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వేలాది మంది రైతులు, కూలీలు, పేద ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, రాజ్ బహదూర్ గౌర్, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి తదితర నాయకులతో పాటు వేలాది మంది పోరాట యోధులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను కనుమరుగు చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించడం ద్వారా భవిష్యత్ తరాలను తప్పుదోవ పట్టించడం దేశానికి, జాతికి ద్రోహం చేయడమేనని కలవేన శంకర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అందించిన స్ఫూర్తితో దోపిడీ, అసమానతలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి వెంకటస్వామి, మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, దాగం మల్లేష్, బి.సుదర్శన్, జోగుల మల్లయ్య, కారుకూరి నగేష్, లింగం రవి, రేగుంట చంద్రకళ, మిరియాల రాజేశ్వరరావు, ఎస్.కె. బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, కొట్టే కిషన్ రావు, పూజారి రామన్న, వనం సత్యనారాయణ, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కి కృషి చేయాలి.



జన్నారం,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి)సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు కలిసి గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని ప్రముఖ కాంట్రాక్టర్,బాదంపెల్లి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మాదాడి పూర్ణచందర్ రావు కోరారు.శుక్రవారం రోజున బాదంపెల్లి గ్రామ సర్పంచ్ సామల్ల భాగ్యలక్ష్మి-లక్ష్మీ రాజాం,ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణలను ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదాడి పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో బాదం పెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాసెట్టి లక్ష్మణ్,బైరి లచ్చన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండ బీఎస్పీ జెండా

### వరంగల్ జోన్-2 ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్



మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అస్పరెంట్ అకాడమీలో బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వరంగల్ జోన్-2 ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ, పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, పెరియార్, అంబేద్కర్, కాన్షీరాం తదితర మహనీయుల స్ఫూర్తి, ఆశయాల సాధనే బహుజన సమాజ్ పార్టీ లక్ష్యమన్నారు. అన్ని వర్గాలకు అండగా బీఎస్పీ జెండా నిలుస్తుందన్నారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో బూత్ కమిటీలు, సెక్టర్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహనీయుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి బీఎస్పీ కార్యకర్తలు నిరంతరం సిద్ధంగా ఉండాలని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. మంచిర్యాల జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గం నూతన ఇన్‌చార్జిగా దుర్గం గంగారాంను వరికిల్ల మల్లేష్ ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ఈసీ సభ్యులు శెట్టి ప్రవళిక, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పెట్టం చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు బండారి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సిరివేని రాజేష్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కుంటాల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు శెట్టి శంకరయ్య, జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జి.పి.ఓ., ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌లతో నెన్నెల మండలంలోని చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాల్లో చేపడుతున్న భూ రికార్డుల నవీకరణ పనులపై సమీక్షను శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. భూ రికార్డుల నవీకరణలో ఎలాంటి పొరపాట్లకు



తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని వి.రాములు సూచించారు ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం

రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు శుక్రవారం రామకృష్ణాపూర్ సింగరేణి ఆర్కే సీఎఓ క్లబ్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించి, ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపం, విగ్రహం, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతిష్ఠాపన, నిమజ్జనం తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు.మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పోలీస్ శాఖ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు విషయంలో ఇబ్బందులు ఉంటే



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి, వైస్‌చైర్మన్ మిట్టపల్లి సరిత , కమిషనర్ మురళీకృష్ణ, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు మనువాద రాజకీయాలు

-బీఆర్ఎస్ నేతలు స్పీకర్ పదవికి ఇవ్వని గౌరవం సామాన్య ప్రజలకు ఇస్తారా

-ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలి దళితుల పై వరుస దాడుల పైన దళిత చైతన్య యాత్ర చేస్తాం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

బోథ్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) గత మూడు రోజులుగా తెలంగాణలో దళితులపై బిఆర్ఎస్ నేతల మనువాద అహంకార దాడులు ఎక్కువయ్యాయని, దానికి బాధ్యత వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ దళిత సమాజానికి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు పౌర సమాజానికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్




కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడగజేందర్ తోపాటు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించకుండా ఆయన చేసింది తప్పు కాదని, బిఆర్ఎస్ ఎల్పి నేతలు వాదించడం, స్పీకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం రాజ్యాంగబద్ధ పదవులపై గౌరవం లేకపోవడం, చిన్నచూపు చూడడమే అవుతుందని విమర్శించారు.ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుండి కేసీఆర్ బయటకు రావాలని దప్పు యాత్రగా వెళ్లిన దళితులను అవమానించే విధంగా బిఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లు, పాలతో శుద్ధి చేయడం మనువాద దొర అహంకారమే అవుతుందని ఇప్పటికైనా యావత్ తెలంగాణ సమాజం ఈ భావజాలాన్ని గ్రహించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నేతలు ఇప్పటికైనా మీ పార్టీ ఆది నాయకత్వం దళితులపై చూపుతున్న దళిత వ్యతిరేక విధానాలపై పోరాడాలని లేకుంటే మీ పార్టీని వదిలి దళిత సమాజంతో పాటు కలిసి పోరాడాలని హితవు పలికారు.త్వరలోనే జిల్లా వ్యాప్తంగా దళితవాడలో పర్యటించి హల్దాని, ఎర్రవెల్లి, తెలంగాణ శాసనసభ స్పీకర్ పై దాడి గురించి దళితవాడలో చైతన్యం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాతయ్య--నానమ్మల అనురాగానికి అంకితమైన రోజు గ్రాండ్ పేరెంట్స్ డే

## నేడు ( సెప్టెంబర్ 12న) గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా....

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితంలో అత్యంత ఆప్యాయతను, అనుభవాన్ని, విలువలను అందించే వారు తాతయ్య--నానమ్మలు, తాతయ్య--అమ్మమ్మలేనని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నప్పటికీ తాతయ్య--అమ్మమ్మల ప్రేమకు, వారి అనుభవానికి విలువ ఏమాత్రం తగ్గలేదన్నారు. వారి జీవిత అనుభవాలు ప్రతి కుటుంబానికి ఒక గొప్ప సంపదగా నిలుస్తాయని అ న్నారు. తాతయ్య--అమ్మమ్మలు పిల్లలకు కేవలం బంధువులు మాత్రమే కాదని, కుటుంబ చరిత్రకు సజీవ ప్రతిరూపాలని అన్నారు. గత తరాల జీవన విధానం, కష్టాలు, విజయాలు, సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతి గురించి పిల్లలకు తెలియజేసే అవకాశం ఎక్కువగా వారికే ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ఉద్యోగాలు, ఆర్థిక బాధ్యతలతో బిజీగా ఉన్న సమయంలో పిల్లలకు ఆప్యాయతను పంచేది చాలాసార్లు తాతయ్య--అమ్మమ్మలేనని చెప్పారు. వారి ఒడిలో పిల్లలు పొందే భద్రత, వారి మాటల్లో కనిపించే ప్రేమ జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఒకప్పుడు భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బలంగా ఉండేదని, తాతయ్య, అమ్మమ్మ, పిల్లలు, మనుమలు కలిసి జీవించేవారని గుర్తుచేశారు. కుటుంబంలోని పెద్దల అనుభవం చిన్న తరాలకు సహజంగానే అందేదన్నారు. పండుగలు, కుటుంబ వేడుకలు, జానపద కథలు, పురాణ గాథలు, సామెతలు, సంప్రదాయాలు ఒక తరం నుంచి మరో తరానికి చేరేవని తెలిపారు. అయితే పట్టణీకరణ, ఉద్యోగాల కోసం వలసలు, చిన్న కుటుంబాల పెరుగుదల వంటి కారణాలతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా తగ్గిపోయిందన్నారు. దీంతో తాతయ్య--అమ్మమ్మలు ఒకచోట, పిల్లలు మరోచోట నివసించే పరిస్థితి పెరిగిందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం కారణంగా వీడియో కాల్స్, ఫోన్ సంభాషణలు సాధ్యమైనప్పటికీ ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడే అనుభూతిని అవి పూర్తిగా భర్తీ చేయలేవన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న పెద్దలకు కుటుంబ సభ్యుల సాన్నిహిత్యం ఎంతో అవసరమని చెప్పారు. వారికి ఖరీదైన బహుమతుల కంటే కొంత సమయం కేటాయించడం, వారి మాటలు వినడం, ఆరోగ్యం గురించి తెలుసుకోవడం ఎంతో విలువైనదన్నారు. తాతయ్య--అమ్మమ్మల పాత్ర పిల్లల వ్యక్తిత్వ వికాసంలో కూడా కీలకమని అన్నారు. చిన్న వయసులోనే ఓర్పు, ప్రేమ, పరస్పర గౌరవం, కుటుంబ విలువలు వంటి అంశాలను పిల్లలు పెద్దల నుంచి నేర్చుకుంటారని తెలిపారు. జీవితంలో ఎదురైన కష్టాలను వారు ఎలా అధిగమించారో తెలుసుకోవడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. పుస్తకాల్లో చదివే చరిత్ర కంటే కుటుంబ పెద్దల జీవిత అనుభవాల ద్వారా తెలుసుకునే చరిత్ర పిల్లలపై మరింత ప్రభావం చూపుతుందన్నారు. వృద్ధుల పట్ల గౌరవం మాటల్లో మాత్రమే కాకుండా ఆచరణలో కూడా కనిపించాలని ఆళవందార్ వేణు మాధవ్ సూచించారు. వృద్ధాప్యం ప్రతి ఒక్కరి జీవితంలో వచ్చే సహజ దశ అని, వయసు పెరిగిన తర్వాత శారీరక సామర్థ్యం తగ్గవచ్చేమో కానీ వారి అనుభవం, ఆలోచనా సంపద, కుటుంబంపై



ప్రేమ మాత్రం తగ్గవని అన్నారు. వృద్ధులను భారంగా భావించే ధోరణి సమాజానికి ప్రమాదకరమని, వారిని ఒంటరితనానికి గురిచేయకుండా కుటుంబ సభ్యులు అనుబంధాన్ని కొనసాగించాలని సూచించారు. గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా పాఠశాలలు, కుటుంబాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. పిల్లలు తమ తాతయ్య--అమ్మమ్మలతో కలిసి పాత జ్ఞాపకాలను పంచుకోవడం, వారి జీవిత కథలను రికార్డు చేయడం, కుటుంబ వృక్షాన్ని రూపొందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో కుటుంబం పట్ల బాధ్యతను, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లల చేతిలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు ఉన్నప్పటికీ వారి జీవితానికి మానవ సంబంధాల వెచ్చదనం అత్యవసరమని అన్నారు. తాతయ్య--అమ్మమ్మలతో మాట్లాడటం, వారి కథలు వినడం, వారితో కలిసి భోజనం చేయడం వంటి చిన్నచిన్న చర్యలే పిల్లల భావోద్వేగ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు .గ్రాండ్ పేరెంట్స్ డే ఒకరోజు శు భాకాంక్షలు చెప్పే కార్యక్రమంగా మాత్రమే మిగలకూడదని, వృద్ధులను గౌరవించడం, వారి అనుభవాన్ని గుర్తించడం, వారికి సమయం కేటాయించడం ప్రతి కుటుంబం యొక్క నిరంతర బాధ్యతగా మారాలని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఒక తరం మరో తరానికి జ్ఞానాన్ని అందించినప్పుడే సమాజంలో విలువలు నిలుస్తాయని, తాతయ్య--అమ్మమ్మల అనుభవం గతానికి గుర్తు మాత్రమే కాదని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని అన్నారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలి






## నిర్మల్‌లో బ్యాంకు ఉద్యోగుల ఆల్ ఇండియా సమ్మె

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 11, ( ప్రజాజ్యోతి )**ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్‌లో బ్యాంకు ఉద్యోగులు ఆల్ ఇండియా సమ్మె చేపట్టారు. శుక్రవారం స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట నిర్మల్ రీజియన్ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏకపక్షంగా, పక్షపాత ధోరణితో తీసుకొచ్చిన పీఎల్ఐ స్కీమ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తమ ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఈ నెల 28, 29, 30 తేదీల్లో మరోసారి ఆల్ ఇండియా సమ్మె నిర్వహించనున్నట్లు యు ఎఫ్ బీ యు ప్రతినిధులు తెలిపారు. అప్పటికీ డిమాండ్లు పరిష్కారం కాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.

**కళా ప్రదర్శనతో ఉద్యోగుల్లో ఉత్సాహం**

సమ్మె కార్యక్రమంలో భాగంగా కళా ప్రదర్శన నిర్వహించి ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. గాయకులు డాక్టర్ ఫిరంగి జోసెఫ్ బాబూరావు,దినేష్, సురేష్, దరువు భోజన్న తమ కళా ప్రదర్శనలు, పాటలతో సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ బీ యు ప్రతినిధులు టీ. శ్రీనివాస్, శ్రీధర్, లక్ష్మణ్, పోశెట్టితో పాటు వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమితులైన శ్రీ హనుమాన్ గౌడ్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు హనుమాన్ గౌడ్‌ను పూల బొకే, శాలువాతో సత్కరించారు. ఉద్యోగ జీవితంలో మరిన్ని పదోన్నతులు పొందుతూ భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు సమ్మయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి మారుతి బద్రి బుచ్చయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల్లో చైతన్యం మరింత పెరగాల్సిన అవసరం ఉంద న్నారు. ఉద్యోగులు తమ ప్రతిభ, సామర్థ్యాలను పెంపొందించుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదే సమయంలో తోటి ఉద్యోగులకు అండగా నిలుస్తూ ఉద్యోగుల సంక్షేమానికి సహాయకారిగా ఉండాలని సూచించారు. నూతనంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన హనుమాన్ గౌడ్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యోగులు, కార్మికుల పట్ల సహకార భావంతో ముందుకు సాగాలని బీసీ అసోసియేషన్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బీసీ అసోసియేషన్ ట్రెజరర్ మల్లేష్, నాయకులు సాంబయ్య, ఎస్ఎన్‌పీసీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి కారుకురి స్వామి, శ్రీనివాస్, పిట్ కార్యదర్శు లు వినోద్, కారుకురి మనోజ్, సందీప్, సత్యనారాయణ, లక్ష్మయ్య, ఎస్ అండ్ పీ సీ సిబ్బంది తదితర నాయకులు, కార్యకర్తలు, బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కీ. శే. కస్తాల రామకృష్ణ గారి ఆశయాల బాటలో.. చిన్నారుల క్రీడా ప్రతిభకు చేయూత!



కేఆర్‌కే కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు రూ. 10 వేల క్రీడా వస్తువులు విరాళంగా అందించిన కస్తాల అరుణ్ కుమార్

**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పట్టణంలోని కే.ఆర్.కే కాలనీలో మండల పరిషత్ ప్రాథమికోన్నత ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా వస్తువుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. కీర్తిశేషులు కస్తాల రామకృష్ణ గారి జ్ఞాపకార్థం వారి మనుమడు కస్తాల అరుణ్ కుమార్ విద్యార్థుల శారీరక, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 10,000 విలువగల క్రీడా వస్తువులను పాఠశాలకు ఉచితంగా బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా క్రీడా, యువజన అభివృద్ధి అధికారి శ్రీ దయానంద రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, సంఘటిత స్ఫూర్తి పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థుల సర్వోతో ముఖాభివృద్ధికి తోడ్పడుతూ పాఠశాలలకు సహాయం అందిస్తున్న దాతలు సమాజానికి ఎంతో ఆదర్శవంతంగా నిలుస్తున్నారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్ర నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తమ తాతగారి స్మరణార్థం విద్యార్థుల శ్రేయస్సు కోసం విలువైన క్రీడా సామగ్రిని సమకూర్చిన దాత కస్తాల అరుణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యాబుద్ధులతో పాటు క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు సమాజంలోని దాతలు ఇలా ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజ్ కుమార్, మసూద్, శ్రీనివాస్, కిరణ్, మదన్, కిషోర్, నీలమ్మ, సునీత, శృతి, శ్రావణి, యాస్మీన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషక ఆహారంపై శ్రద్ధ వహించాలి

**--ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి**



**నేరడిగొండ సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** మండలంలోని తేజాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి మాట్లాడుతూ, గర్భిణులు మరియు బాలింతలు పోషకాహారం తీసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. శరీరానికి అవసరమైన శక్తి కోసం గోధుమలు, బియ్యం, రాగులు, జొన్నలు వంటి ధాన్యాలతో పాటు సరైన ప్రమాణంలో కొవ్వు పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. అలాగే శరీరంలోని కీలక వ్యవస్థలు క్రమబద్ధంగా పనిచేయడానికి చిక్కుళ్ళు, పప్పు ధాన్యాలు, మాంసం మరియు గుడ్లు ఎంతో దోహదపడతాయని వివరించారు. సరైన పోషకాహారంతోనే తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బీమా భాయి, జ్యోతి, ఆయాలు ప్రియంక, రాజమణిలతో పాటు పలువురు గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పొలాల అమావాస్య పండుగ..



**తాండూర్ సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి** తాండూర్ మండల పరిధి లోని ఆచలాపూర్ (కొమ్ముగూడెం) గ్రామంలో బడగ పండుగను శుక్రవారం రోజున నేతకాని కులస్తులు ఘనంగా నిర్వహించారు. పొలాల అమావాస్య పండుగ రోజు ఉపవాస దీక్షలు ఉండి, పిండి వంటలు చేసి, పెద్దలకు కొత్తబట్టలు పెట్టి బంక మట్టితో ఎడ్లను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజించి మట్టితో ఎడ్లను తయారు చేసిన వాటికి నైవేద్యాలు సమర్పించి దీక్షలను పూర్తి చేశారు. అనంతరం పొలాల అమావాస్య రోజున చేసిన మట్టి ఎడ్లను గంపలలో ఉంచి బడగ రోజున కొత్త బట్టలు వేసుకొని పిండి వంటలను తీసుకొని చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరూ డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి స్థానిక చెరువులలో నిమజ్జనం చేసి పండుగను ఆనందంగా నిర్వహించా రు. తాండూర్ గ్రామంలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీగా ఘనంగా పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా నేతకాని కులస్తులకు ఇది పెద్ద పండుగ అని ప్రతి సంవత్సరం ప్రజలందరూ ఏ ప్రాంతంలో ఉన్న తమ సొంత గ్రామానికి వచ్చి పండుగ చేసుకుంటారు. కుటుంబం అంత సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను పూజిస్తూ పొలాల అమావాస్య పండుగను ఉపవాస దీక్షతో నిర్వహించి తరువాత రోజున బడగ పండుగను నిర్వహిస్తామని తెలిపారు.

## స్పీకర్‌పై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు అప్రజాస్వామికం

--- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి



**నేరడిగొండ సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి):** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడం శాసనసభ వ్యవహారాలకు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ ముందర నల్ల టీ షర్టులు ధరించి నిరసన తెలపడమే కాకుండా, విధుల్లో ఉన్న మహిళా పోలీసులను అవమాన పరచడం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. గతంలో కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ రోడ్డులో దళితులు నడిచారనే నెపంతో ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయించి, దళితులను తీవ్రంగా అవమానించారని దుయ్యబట్టా రు. ఇది దొరల అహంకారపూరిత వైఖరిని తెలియజేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి ప్రబుల్ రెడ్డి, ఆడే వసంత్ రావు, సెక్రటరీ అగ్గు రమేష్, యూ. రామ్ లక్ష్మణ్ గౌడ్,ఎర్రెడ్ల చంద్రశేఖర్ నాయుడు, రవి, పాల శంకర్, కుంట శంకర్, కాజా బాయ్, రమేష్ రెడ్డి, పెద్ద రెడ్డి, ఆడే రమేష్, పోతన్న, సేమ్యా నాయక్, జాదవ్ వసంత్, రాథోడ్ వసంత్,పార్ల. సాయన్న,ఆడే రమేష్, అశోక్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగడానికి ఉపాధ్యాయుల అంకితభావమే ప్రధాన కారణము

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగడానికి ఉపాధ్యాయుల అంకితభావమే ప్రధాన కారణమన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అదే లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే



అవకాశాలు అందుబాటులో ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో అవసరమైన వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు .ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలు, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల



అభివృద్ధికి ఉపయోగపడేలా పనిచేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందువరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికతో అసభ్య ప్రవర్తన పెండెం సతీష్ పై పోక్సో కేసు నమోదు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** పట్టణంలోని గోదావరి రోడ్ కు చెందిన పెండెం సతీష్ (41) అనే వ్యక్తి ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం సాయంత్రం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ధర్మపురికి చెందిన ఓ బాలికకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆ బాలిక తల్లి పెండెం సతీష్ జాతకాలు చూసి బాగు చేస్తాడని తెలుసుకుని అతని దగ్గరకు బాలికను తీసుకు వచ్చింది.ఈ నెల 8న తన కూతురితో అసభ్యంగా ప్రవర్తించి, ఎవరికైన చెబితే చంపుతానని బెదిరించాడని తెలిపారు.ఈ నెల 10న బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుణ్ణి గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. అనంతరం శుక్రవారం సాయంత్రం నిందితుణ్ణి కోర్ట్ కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. సర్కిల్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రజలందరికి పోలీసులు మాయలు, మంత్రాలు, తంత్రాల, కడుపులో మందు పోయడం, ఎత్తి పోయడం లాంటి మూఢ నమ్మకాలు లాంటివి ఉండవన్నారు. మూఢ నమ్మకాలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. మంత్రాల ద్వారా రోగాలు నయమవుతాయని, గుప్తనిధులు లభిస్తాయని లేదా ఇతరులకు కీడు జరుగుతుందని చెప్పే దొంగ బాబాలు, మంత్రగాళ్ల మాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దన్నారు. శారీరక లేదా మానసిక అనారోగ్య సమస్యలు




తలెత్తినప్పుడు వెంటనే అర్హత కలిగిన వైద్యులను లేదా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి తప్ప, మంత్రగాళ్ల వద్దకు వెళ్లి సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టవద్దన్నారు. ఈ విధమైన చర్యలు సమాజ శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా చట్టరీత్యా తీవ్రమైన నేరమన్నారు. ఈ నమ్మకాలతో అమాయక ప్రజలను మోసం చేయడానికి ఎవరైనా పాల్పడితే తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులు ముద్దు పిఓపి వినాయకులు వద్దు

**పర్యావరణహితానికి మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి**





**బాసర, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో మట్టి గణ పతులను ప్రతిష్టించాలని హంస వాయిని పాఠశాల కరస్పాం డెంట్ ఓంకార దేశాయ్ అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం హంసవాహిని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ఆయా ఇళ్లకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్ష ణలో భాగస్వాములు కావాలని ఓంకార దేశాయ్ సూచించారు.

## ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలి

**బ్యాంకు ఉద్యోగుల ఆల్ ఇండియా సమ్మె**

**పాల్గొన్న సారంగాపూర్ బ్యాంకు ఉద్యోగులు**



**సారంగాపూర్,సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి** ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్‌లో బ్యాంకు ఉద్యోగులు ఆల్ ఇండియా సమ్మె చేపట్టారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట నిర్మల్ రీజియన్ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏకపక్షం గా, పక్షపాత ధోరణితో తీసుకొచ్చిన పీఎల్ఐ స్కీమ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తమ ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించక పోతే ఈ నెల 28, 29, 30 తేదీల్లో మరోసారి ఆల్ ఇండియా సమ్మె నిర్వహించనున్నట్లు ఖఖీదీఖ ప్రతినిధులు తెలిపారు. అప్పటికీ డిమాండ్లు పరిష్కారం కాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.

**కళా ప్రదర్శనతో ఉద్యోగుల్లో ఉత్సాహం**

సమ్మె కార్యక్రమంలో భాగంగా కళా ప్రదర్శన నిర్వహించి ఉద్యోగు ల్లో ఉత్సాహాన్ని నింపారు. గాయకులు డాక్టర్ ఫిరంగి జోసెఫ్ బాబూరావు,దినేష్, సురేష్, దరువు భోజన్న తమ కళా ప్రదర్శన లు, పాటలతో సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు టీ. శ్రీనివాస్, శ్రీధర్, లక్ష్మణ్, పోశెట్టి, సారంగాపూర్ బ్యాంకు మేనేజర్ సందీప్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, క్యాషియర్ నరేష్, క్లర్క్ సాయి,వినోద్ తో పాటు వి విధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయకులే ముద్దు

- -రసాయన విగ్రహాలు వద్దు
- -ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను పక్కన పెడదాం
- -పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం
- -నీళ్ల కాలుష్యానికి చెక్ పెడదాం
- -పంచభూతాలను గౌరవిద్దాం
- -దన్నూరు బి ప్రాథమిక పాఠశాల పిల్లలు



**బోథ్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు మట్టి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రకృతి పర్యావరణానికి మట్టి వినాయకులే మట్టి వినాయకులే ఎంతో మేలని తెలిపారు. సహజ సిద్ధమైన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు. మన సంస్కృతి సాంప్రదా యాలను కాపాడుకుంటూ పంచభూతాలను గౌరవించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి





**సారంగాపూర్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని వివేకా నంద పాఠశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులు మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి, మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నేరెళ్ల ఉషారాణి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను మట్టి విగ్రహాలతో జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, ప్రతి ఒక్కరూ పర్యావరణహిత గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత మాట్లాడుతూ మట్టి ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నా రు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరు ఎం ఏ ఫామ్ హౌస్ వారి ఆధ్వర్యంలో రోడ్డుపై గల గుంతలను పూడిచివేత



**తాండూర్ సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి** తాండూర్ రేచిని రోడ్ రైల్వే స్టేషన్ వెనుక నుండి తాండూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లే ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి రాత్రి సమయంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని భావించిన ఎం ఏ సమస్త సభ్యులు సుబ్బార్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను తమ సొంత ఖర్చుతో సిమెంట్ కంకరతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడుపివేసే కార్యక్రమం నిర్వహించారు దీనిని చూసిన గ్రామ స్తులు సుబ్బు అభినందిస్తూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు,

## సీఎం ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో పరిష్కరించలేని, పైస్థాయిలో పరిష్కరించాల్సిన దరఖాస్తులను వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ రాష్ట్రీ య పోషణ మాసం కార్యక్రమాలకు సంబంధించిన గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. డీడబ్ల్యూవో వినూత్నతో కలిసి గోడప్రతు లను ఆవిష్కరించిన ఆయన, పోషణ మాసం కార్యక్రమాలను అక్టోబర్ 8వ తేదీ వరకు పకడ్బందీగా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. పోషకాహారం, ఆరోగ్యం, మహిళలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన రవికి నాయకుల పరామర్శ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 11 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు గాజుల రవి,ని అతి వేగంతో వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైనట్లు తెలుసుకున్న పలువురు నాయకులు, కళాకారులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా 57 ఉపకుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం గంగాధర్, తెలంగాణ ధూంధాం కళాకారులు, ఉత్తమ కళాకారుడి అవార్డు, రివార్డు గ్రహీత దరువు భోజన్న, అంతర్జాతీయ గాయకులు ఇడగనూరు దినేష్ (స్వర్ణ )తదితరులు గాయపడిన వ్యక్తిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సిర్పూర్(టి)రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ బీట్ కు క్షేత్ర స్థాయిలో పర్యటించిన ట్రైనీ ఎఫ్ఆర్ఓ లు

టైగర్ ట్రాకింగ్ చేయాల్సిన విధానాన్ని సందర్శించి ప్లాంటేషన్ను విజయ వంతం చేయడానికి తీసుకున్న చర్యల పరిశీలన

అక్రమనకు గురైన అటవీ భూమిని స్వాధీనం చేసి వన్య ప్రాణులకు అనువైన ప్రాంతంగా మార్చిన సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావును అభినందించిన ట్రైని ఎఫ్ఆర్ఓ లు:

డిఆర్ఓ ప్రవీణ్ కుమార్, సెక్షన్ అధికారి మోహన్ రావు,ట్రైనీ ఎఫ్ఆర్ఓ లకు ప్లాంటేషన్ల విజయవంతం తోపాటు:బిబి

టైగర్ ట్రాకింగ్ విధానం, అక్రమనకు గురైన అటవీ భూమి స్వాధీన సంరక్షణ పై వివరించి, విశ్లేషించి,కుప్తకరించి అవగాహన కల్పించారు:



**సెప్టెంబర్11సిర్పూర్ (టి) కానిస్టెన్సీ ప్రజా జ్యోతి ప్రతినిధి కబీర్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ లో ట్రైని ఎఫ్ఆర్ఓ ల క్షేత్రస్థాయి పర్యటన డిఆర్ఓ ప్రవీణ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు ఫారెస్ట్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని ఇటిక్యాల పహాడ్ బీట్ కు ట్రైని ఎఫ్ఆర్ఓ లు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా టైగర్ ప్యాకింగ్ చేయాల్సిన విధానాన్ని సందర్శించి ప్లాంటేషన్ ను విజయవంతం చేయడానికి తీసుకున్న చర్యలను పరిశీలించారు. అనంతరం అక్రమనకు గురైన అటవీ భూమిని స్వాధీనం చేసుకొని వన్యప్రాణులకు అనువైన ఆవాస మార్చిన సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు ను ట్రైనీ ఎఫ్ఆర్ఓ లు అభినందించారు. డిఆర్ఓ ప్రవీణ్ కుమార్ సెక్షన్ అధికారి మోహన్ రావు ట్రైనీ ఎఫ్ఆర్ఓ లకు ప్లాంటేషన్ విజయవంతం తో పాటు టైగర్ ట్రాకింగ్ విధానం అక్రమనకు గురైన అటవీ భూమిని స్వాధీనం చేసుకొని అటవీ సంరక్షణ తో పాటు వన్యప్రాణుల ఆవాస కేంద్రం గా మార్చిన విధానంపై వివరించి విశ్లేషించి కుప్తకరించి అవగాహన కల్పించారు. అటవీ భూమిని తిరిగి వన్యప్రాణులకు అనువైన ప్రాంతంగా మార్చినందుకు సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు ను ట్రైనీ ఎఫ్ఆర్ఓలు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ప్రవీణ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు అరుణ్ రెడ్డి, రవీనా, వాచర్లు పాల్గొన్నారు.

## జాతీయ అటవీ అమరుల దినోత్సవం



**నిర్మల్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి** జాతీయ అటవీ అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా చించోలి సమీపంలోని గండి రామన్న అర్బన్ పార్క్‌లో ఉన్న అటవీ అమరుల స్థూపం వద్ద అటవీ అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. నిర్మల్ అటవీ మండల అధికారి నాగిని మాను అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. అనంతరం నిర్మల్ జిల్లాలో అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ అమరులైన సిబ్బంది కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసర సర్కిల్ నిఘా విభాగం అటవీ మండలాధికారి శివకుమార్, ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు, జిల్లా అటవీ క్షేత్ర అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో పోలాల పండుగ వేడుకలు



**తాండూర్ సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి**మంచిర్యాల జిల్లా, తాండూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ నేతకాని వాడలో పోలాల పండుగను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పోలాల పండుగ సందర్భంగా మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నేతకాని కులస్తులందరూ కలిసి పండుగను ఆంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. పూజలు పూర్తైన తర్వాత పూజించిన మట్టి ఎద్దుల ప్రతిమలను చెరువులో నిమజ్జనం చేయడం ఈ పండుగలో ప్రధానమైన సంప్రదాయం. రైతుల జీవితంలో ఎద్దుల ప్రాధాన్యతను, పశువుల పట్ల మనకున్న గౌరవాన్ని చాటిచెప్పే ఈ పండుగ మన పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. మన పల్లె సంస్కృతి... మన సంప్రదాయం... మన పోలాల పండుగ...

# రెడ్లపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రెడ్డి సంఘం మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల రెడ్డి సంఘం నాయకులు

### నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రెడ్లపై అసభ్యకర అవమానకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై తెలంగాణ శాసన మండలి సభ్యులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెడ్డి సంఘం మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల రెడ్డి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు రూపంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యూ న్యూస్ వేదికగా ఈ నెల 5న నకిరేకల్‌లో ముఖ్యమంత్రి సభ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకున్న సంబంధాల గురించి మీడియాతో మాట్లాడిన వ్యాఖ్యలను ఉద్దేశించి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న రెడ్లకు నీతి, జాతి లేదంటూ అసభ్యకరంగా, అవమానకరంగా రెడ్లను దూషించారని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు తెలంగాణ సమాజంలోని వివిధ వర్గాల మధ్య వైషమ్యాలను పెంచే విధంగా ఉన్నాయని, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసి శాంతిభద్రతల సమస్యలు తలెత్తే పరిస్థితులకు దారితీసే విధంగా ఉన్నాయని వారు అన్నారు. ఇటువంటి కుట్రపూరిత వ్యాఖ్యలు తెలంగాణలో పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు ప్రజల అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగించే అవకాశం ఉందని అన్నారు. కావున చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, ఆయన చేసిన వ్యాఖ్యలపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సమర్పించిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేసినట్లు రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు మోతె రాఘవరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఏ. వెంకట్ రెడ్డి, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పి. బాపురెడ్డి, జాయింట్ సెక్రటరీలు సిహెచ్. ఇంద్రారెడ్డి, టీ. మోహన్ రెడ్డి, ఎల్. బాపురెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. విశ్వనాథన్ రెడ్డి, కే. సతీష్ రెడ్డి, వి. మధుసూదన్ రెడ్డి, ఎస్. గోపాల్ రెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి, ఓ. తిరుపతిరెడ్డి, పి. కులశేఖర్ రెడ్డి, సిహెచ్. మల్లారెడ్డి, వి. మదన్మోహన్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, కే. బ్రహ్మ రెడ్డి, సిహెచ్ఎస్. సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

**వేద మంత్రోచ్చారణల మధ్య పాల్గొన్న ముత్తైదువులు**



**బాసర, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** బాసర పుణ్యక్షేత్రంలోని బాలాలయంలో ప్రత్యేక మండపంలో శుక్రవారం పురస్కరించు కుని ఆలయ అర్చకులు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించా రు. అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ముత్తైదువులతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహింపజేశారు. భక్తిశ్రద్ధలతో మహిళలు వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం తరపున సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## కేఆర్‌కే కాలనీ లో ప్రభుత్వ పాఠశాలకు క్రీడా వస్తువులు విరాళంగా అందించిన కస్తాల అరుణ్ కుమార్



**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ పట్టణంలోని కే.ఆర్.కే కాలనీలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా వస్తువుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కస్తాల రామకృష్ణ జ్ఞాపకార్థం వారి మనుమడు కస్తాల అరుణ్ కుమార్ విద్యార్థుల శారీరక, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 10,000 విలువగల క్రీడా వస్తువులను పాఠశాలకు ఉచితంగా బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడా, యువజన అభివృద్ధి అధికారి దయానంద రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, సంఘటిత స్ఫూర్తి పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థుల సర్వోతో ముఖాభివృద్ధికి తోడ్పడుతూ పాఠశాలలకు సహాయం అందిస్తున్న దాతలు సమాజానికి ఎంతో ఆదర్శవంతం గా నిలుస్తున్నారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్ర నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తమ తాతగారి స్మరణార్థం విద్యార్థుల శ్రేయస్సు కోసం విలువైన క్రీడా సామగ్రిని సమకూర్చిన దాత కస్తాల అరుణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యాబుద్ధులతో పాటు క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు సమాజంలోని దాతలు ఇలా ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజ్ కుమార్, మసూద్, శ్రీనివాస్, కిరణ్, మదన్, కిషోర్, నీలమ్మ, సునీత, శృతి, శ్రావణి, యాస్మీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లోడ్లపై ఎస్ఈ ఆకస్మిక తనిఖీ

**పీక్ అవర్స్ డిమాండ్, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరుపై సమీక్ష**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా, లోడ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ) ఉత్తమ్ జాడే శుక్రవారం 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఆయన వివిధ ఫీడర్ల వారీగా విద్యుత్ లోడ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీక్ అవర్స్‌లో విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉంటోంది.. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం ఎలా ఉంది.. సబ్‌స్టేషన్ పనితీరు ఎలా కొనసాగుతోంది అనే అంశాలపై అధికారులతో సమీక్షించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సబ్‌స్టేషన్‌ను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్నందున లోడ్ బ్యాలెన్సింగ్, గ్రిడ్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఈ ఆదేశించారు. వినియోగదారు లకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈ (ఓపీ) దుస్సా శ్రీనివాస్‌తోపాటు సబ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య పోస్టుల భర్తీకి వేగం

**ప్రభుత్వ వైద్య కళాశాలలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు**




**ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న వైద్య బోధనా పోస్టుల భర్తీకి చర్యలు వేగవంతం చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల పోస్టులను ఏడాది కాలపరిమితికి ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, శిక్షణ అందించేందుకు అవసరమైన బోధనా సిబ్బందిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అవసరమైన సిబ్బందిని భర్తీ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు.

## చిన్నారుల చిరు సహాయం

**-చిన్నారుల సహాయం చిటికెడంత ఆలోచన ఆకాశమంత**

**-నేపాల్ వరద బాధితులకు శిశు మందిర్ విద్యార్థుల ఆర్థిక అండ**

**-మానవత్వాన్ని చాటుకున్న పిల్లలు**



**బోథ్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాము సైతం అంటూ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. బోథ్ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఇటీవల నేపాల్ లో సంభవించిన భారీ వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు మానవత్వాన్ని చాటుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులంతా కలిసి నేపాల్ వరద బాధితుల సహాయనిధి పేరుతో విరాళాలు సేకరించారు. తమ పాకెట్ మనీ నుంచి, అలాగే తోచినంత మొత్తాన్ని పొదుపు చేసి ఈ సహాయ నిధిని సమకూర్చారు. సేకరించిన ఈ సహాయ నిధిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ కు విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. తోటి వారికి సహాయం చేయాలని గుణం, పిల్లల్లో నైతిక విలువలను పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థులను ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడానికి విద్యార్థుల సేకరించిన మొత్తం డబ్బుకు, అంతే సమానమైన డబ్బును స్కూల్ మేనేజ్మెంట్ తరపున పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ కలిపి ఆ మొత్తం డబ్బును నేపాల్ ప్రధానమంత్రి విపత్తు సహాయనిధికి పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగుదారులు సర్వేకు సహకరించాలి

**-ఏఈఓ శ్యాంసుందర్ రెడ్డి**



**బోథ్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం బోథ్ బి శివారంలోని పలు పంటల క్షేత్రాలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగు విస్తీర్ణం, తో పాటుగా పంటలను నమోదు చేసుకోవడం మూలంగా వాస్తవ సాగు పరిస్థితులతో పాటు స్పష్టమైన సమాచారం ప్రభుత్వానికి అందుతుందని తెలిపారు. దీంతో భవిష్యత్తులో అన్నదాతలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భవాని మాత ఎల్లమ్మ తల్లి జాతర

## భక్తిశ్రద్ధలతో గుట్టకు పోటెత్తిన భక్తకోటి.. భాజా బజంత్రీల నడుమ గుట్టెక్కిన భక్తజనం

## పటిష్ఠ పోలీసు బందోబస్తు.. ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన జాతర ప్రాంగణం







**ఆసిఫాబాద్ ఆర్సీ,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువైన భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. సర్పంచ్ మొహార్లే బాపూజీ అధ్యక్షతన నిర్వహించిన జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే గుట్ట వైపు భక్తుల రాకతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.భవాని మాత, ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించేందుకు భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లే దారిలో భాజా బజంత్రీల నడుమ భక్తులు ఉత్సాహంగా గుట్టెక్కిన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణలతో గుట్ట ప్రాంతం మార్మోగింది. ఎటుచూసినా భక్తజన సందోహం కనిపించడంతో జాతర ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. అమ్మవార్ల దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. గుట్టపై వెలసిన భవాని మాత, ఎల్లమ్మ తల్లి సన్నిధి భక్తులను ఆధ్యాత్మికంగా మైమరపించింది. జాతర సందర్భంగా గుట్ట ప్రాంతమంతా ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులను ఆకట్టుకుంది. పూజా కార్యక్రమాలు, అమ్మవారి దర్శనం, భక్తుల రాకపోకలతో గుట్ట పరిసరాలు సందడిగా మారాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు సైతం ఉత్సాహంగా జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుట్టకు వచ్చే భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. జాతర ప్రశాంతంగా జరిగేలా అధికారులు, పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, రాకపోకలు తదితర అంశాలపై దృష్టి సారించారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సర్పంచ్ మొహార్లే బాపూజీతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు సహకరించారు. భక్తుల జయజయధ్వానాలు, భాజా బజంత్రీల మోత, అమ్మవారి నామస్మరణలతో సరండి గుట్ట ప్రాంతం ఆధ్యాత్మికతకు ప్రతిరూపంగా మారింది. భవాని మాత, ఎల్లమ్మ తల్లి దర్శనం కోసం వచ్చిన భక్తకోటి జనులను జాతర మహోత్సవం భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. సరండి గ్రామ శివారులోని గుట్టపై ప్రతి ఏడాది జరిగే ఈ జాతర భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుండగా, ఈసారి కూడా జాతర ఘనంగా జరగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు భక్తకోటిపై ఎల్లవేళలా ఉండాలని నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# పత్తి పంటలో గంజాయి సాగు.. నిందితుడి అరెస్ట్

**5 గంజాయి మొక్కలు, 67 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం**

**ఎలుగుబంటి గోరు సీజ్.. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు**

**సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగు**

**ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్**

**ఇచ్చోడ, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం గాంధీనగర్ గ్రామ శివారులోని వ్య వసాయ భూమిలో పత్తి పం ట మధ్య అక్రమంగా గంజా యి సాగు చేస్తున్న వ్యక్తిని ఇచ్చోడ పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమా చారం మేరకు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే గస్తీ బృందం అప్ర మత్తమై, అటవీశాఖ అధి కారులను పంచ సాక్షులుగా వెంట తీసుకొని వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వ హించారు. ఈ క్రమంలో ప త్తి పంట మధ్య గంజాయి మొక్కలను పెంచుతూ, వా టిని పీకుతున్న నిందితుడు పోలీసులకు పట్టుబడ్డాడు. తనిఖీల్లో సుమారు 3 నుం చి 4 అడుగుల ఎత్తు ఉన్న 5 గంజాయి మొక్కలను గు ర్తించి స్వాధీనం చేసుకున్నా రు. వీటి విలువ సుమారు రూ.50,000గా ఉంది. అ నంతరం నిందితుడి వ్యవ సాయ షెడ్‌లో తనిఖీ చేయ గా 67 గ్రాముల ఎండు గంజాయి లభించడంతో దానిని కూడా స్వాధీనం చేసు కు న్నారు. ఎండు గంజాయి విలువ సుమారు రూ.1,000 గా అంచనా వేశారు.అదే విధంగా షెడ్‌లో ఒక ఎలు గుబంటి గోరు లభించడంతో దానిని కూడా స్వాధీనంచే సుకున్నారు. అటవీ ప్రాంతా నికి వెళ్లిన సమయంలో చని పోయిన ఎలుగుబంటిని గు ర్తించి దాని గోరును తీసుకు న్నట్లు నిందితుడు వెల్లడిం చినట్లు పోలీసులు తెలిపా రు. గంజాయిని అక్రమంగా సాగు చేసి, విక్రయించడం ద్వారా తక్కువ సమయం లో సులభంగా డబ్బు సం పాదించాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు ద ర్యాప్తులో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు, ఎండు గంజాయిని సీజ్ చేసి, నిందితుడిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్, 198 5, వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్) యాక్ట్, 1972 ప్రకారం కేసు న మోదు చేసి తదుపరి చట్ట పరమైన చర్యలు చేపట్టి న ట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్. రమేష్ తెలిపారు.

**నిందితుడు**

యెర్మ మారుతి (29) యెర్మ భిక్కు, నివాసం: హెచ్.నెం. 7-69, మామిడి గూడ, మన్నూర్ గ్రామం, గుడి హత్నూర్ మండలం. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమసాగు, రవాణా, విక్ర యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ప్రజలు త మ పరిసరాల్లో గంజాయి సాగు లేదా మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.



# గుట్ట జాతరపై సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ

## భక్తుల సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ..

## రాత్రి వేళల్లోనూ ఏర్పాట్ల పరిశీలన

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):వాంకిడి:** మండలంలోని సరండి గ్రామపంచాయతీ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో గుట్ట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతర ప్రారంభం నుంచి భక్తులు తిరిగి వెళ్లే వరకు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యాలపై సర్పంచ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. గుట్టపైకి చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాకపోకల పరిస్థితిని పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్యం, భక్తుల రాకపోకలు, దుకాణ సముదాయాల ఏర్పాటు తదితర అంశాలను స్వయంగా పర్యవేక్షించారు. ఏదైనా సమస్య భక్తుల దృష్టికి రాకముందే గుర్తించి పరిష్కరించే విధంగా సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాలు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. గుట్ట పరిసరాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాలు, పూజా సామగ్రి తదితర దుకాణాలు ఏర్పాటు కావడంతో జాతర ప్రాంగణం సందడిగా మారింది. దుకాణాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో సర్పంచ్ బాపూజీ అక్కడ కూడా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టారు. దుకాణ యజమానులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. దుకాణాల ముందు రాకపోకలకు ఆటంకం కలగకుండా చూసుకోవాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణ యజమానులకు సూచించారు. భక్తులు కుటుంబ సమేతంగా జాతరకు వస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వ్యాపార నిర్వహణతో పాటు జాతర ప్రశాంతంగా సాగేందుకు దుకాణదారులు కూడా సహకరించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భక్తుల రద్దీ కొనసాగడంతో సర్పంచ్ బాపూజీ జాతర ప్రాంగణంలోనే ఉండి ఏర్పాట్లను నిరీక్షిస్తూ పర్యవేక్షించారు. చీకటి పడిన తర్వాత కూడా గుట్ట పరిసరాల్లో విద్యుత్ వెలుగుల పరిస్థితి, భక్తుల రాకపోకలు, దుకాణ సముదాయాల వద్ద పరిస్థితులు, భక్తులు సురక్షితంగా తిరిగి వెళ్లే విధానం తదితర అంశాలను పరిశీలించారు. రాత్రి సమయం అయినప్పటికీ భక్తులకు ఇబ్బంది కలగకుండా సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. జాతరకు వచ్చిన ప్రతి భక్తుడు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకుని, జాతరను ఆనందంగా వీక్షించి క్షేమంగా తిరిగి వెళ్లాలనే ఉద్దేశంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అవసరమైన చోట వెంటనే స్పందిస్తూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా గుట్టపై భక్తుల రద్దీ పెరుగుతున్న సమయంలో రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడకుండా అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకునేలా సూచనలు చేశారు. గుట్టపైకి వెళ్లే సమయంలో భక్తులు జాగ్రత్తగా ఉండాలని, రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించారు. జాతరలో భక్తుల రద్దీ పెరుగుతున్న కొద్దీ సర్పంచ్ బాపూజీ స్వయంగా ప్రాంగణంలో తిరుగుతూ పరిస్థితులను గమనించడం గ్రామస్థులు, భక్తుల దృష్టిని ఆకట్టుకుంది. పగలు మాత్రమే కాకుండా రాత్రి వేళల్లోనూ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఉండటంతో జాతర నిర్వహణపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ స్పష్టంగా కనిపించింది. భక్తులకు అవసరమైన సౌకర్యాల విషయంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసేందుకు నిరంతరం అందుబాటులో ఉండటం పట్ల గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేశారు. జాతర అనేది గ్రామానికి సంబంధించిన ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను ఒక్కచోట చేర్చే పెద్ద ఉత్సవమని, ఇలాంటి సందర్భాల్లో భక్తులకు మంచి వాతావరణం కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యత అని సర్పంచ్ బాపూజీ పేర్కొన్నారు.



భక్తుల సౌకర్యం కోసం గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భక్తులు కూడా జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. దుకాణ యజమానులు కూడా భక్తుల పట్ల బాధ్యతగా వ్యవహరించి జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో జాతర ప్రశాంతంగా, విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, జాతరకు తరలివచ్చిన ప్రతి భక్తుడు సంతోషంగా అమ్మవార్ల దర్శనం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సర్పంచ్ బాపూజీ ఆకాంక్షించారు. మొత్తంగా సరండి గ్రామపంచాయతీ శివారులోని గుట్ట జాతర సందర్భంగా భక్తుల సౌకర్యం, భద్రత, రాకపోకలు, దుకాణ సముదాయాల నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి ప్రతి అంశంపై సర్పంచ్ మొహార్లే బాపూజీ ప్రత్యేక దృష్టి సారించడం చర్చనీయాంశంగా మారింది. జాతర ముగిసే వరకు ఏర్పాట్లను నిరంతరం పరిశీలిస్తూ, భక్తులు క్షేమంగా వెళ్లేలా పర్యవేక్షణ కొనసాగించడం పట్ల గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.

# బీసీ సబ్‌కులాల వారీగా జనగణన చేపట్టాలి

## కేంద్రం ఇచ్చిన హామీని వెంటనే

## అమలు చేయాలి

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి)** బీసీ జనగణనను సబ్ కు లాల వారీగా చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ, నేటికీ ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చే యకపోవడం బీసీల అభి వృద్ధిని అడ్డుకోవడమేనని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీసీ సంక్షేమ సం ఘాల ఆధ్వర్యంలో జిల్లా క లెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీ సంఘాల ధర్మ పోరాట దీక్ష కార్యక్ర మంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని సంఘీభా వం తెలిపారు. దీక్షలో పా ల్గొన్న బీసీ సంఘాల నాయ కులు, కార్యకర్తలను ఆయ న అభినందించారు. ఈ సం దర్భంగా జోగు రామన్న మా ట్లాడుతూ బీసీ కుల గణన లో సబ్‌కులాల వారీగా జ నాభా వివరాలను సేకరించి, అందుకు అనుగుణంగా రిజ ర్వేషన్లు కల్పించాల్సిన అవ సరం ఉందన్నారు. కేంద్ర ప్ర భుత్వం ప్రకటించిన సబ్ కు లాల వారీగా బీసీ జనగణన ప్రతిపాదనను వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చే శారు. బీసీల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు బీసీ నాయకులు జాజుల శ్రీనివా స్ నేతృత్వంలో అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉద్యమిస్తున్నారని తెలిపారు. బీసీలకు సబ్‌కులాల వారీగా జనాభా ప్రాతిపది కన రిజర్వేషన్లు కల్పించేందు కు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తా ను మంత్రిగా ఉన్న సమ యంలో నూ బీసీ జనాభాను సబ్‌కులాల వారీగా లెక్కిం చి, వారి జనాభా నిష్పత్తికి అ నుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలనే అంశాన్ని పలు మార్లు ప్రతిపాదించామని జోగు రామన్న గుర్తు చేశా రు. బీసీ కులాల సమగ్ర అ భివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అ వసరమైన సహకారం అం దించాలని ఆయన కోరారు. బీసీల న్యాయమైన డిమాం డ్లను కేంద్రం వెంటనే పరిష్క రించకపోతే, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్మ పోరాటా లను మరింత ఉధృతం చే స్తామని జోగు రామన్న హెచ్చ రించారుఈ కార్యక్రమంలో చిక్యల దత్తు కలల శ్రీనివాస్, బండరి దేవన్న, అశోక్, పండ్ల శీను, డివిటి రాజు, గంద్రత్ రమేష్, పసుపుల రమ ఉమామహేశ్వరి, గంగమ్మ,,నవత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## సి ఎం ఫ్లెక్సీ దహనం విఫల యత్నం....బేల మండల కేంద్రంలో ఉద్రిక్తత

**అడ్డుకున్న పోలీసులు**

**యువజన కాంగ్రెస్,కాంగ్రెస్ నాయకుల అరెస్ట్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ అసెంబ్లీ సమా వేశాలు జరుగుతున్న నేపథ్యంలో బి.ఆర్.ఎస్ ఎమ్మె ల్యే కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అహంకార పూరిత, అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని శివాజీ చౌక్ లో శుక్రవారం యువజన కాంగ్రెస్ తో పా టు కాంగ్రెస్ నాయకులు కేటీ ఆర్ ఫ్లెక్సీ దహన యత్నం తీవ్ర ఉద్రిక్తత దారితీసింది.జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో కేటీఆర్ ఫ్లెక్సీని దాహనం చేసేందుకు యత్నించిన యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి ఇరువురి మధ్య తీవ్ర తోపులాట జరిగింది.పోలీసుల తీరును ఖండిస్తూ నాయకులు వ్యతిరేక నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపే ష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రూప్ రావులు మాట్లాడుతూ కేటీఆర్ దొర అహంకారాన్ని తన మాటల్లో చూపిస్తూ రాష్ట్ర ము ఖ్యమంత్రితో శాసనసభ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై చర్చించేందుకు సిద్ధంగా ఉండాలని, సభను తప్పుతోవ పట్టించే చర్యలు మానుకోవాలని, లేనియెడ ల ప్రజలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి సబ్యుడు రాందాస్, జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్,బేల మండల సర్పంచుల సంఘం అధ్యక్షు డు అశోక్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వా మన్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజ య్ గుండావర్,సర్పంచులు బాదిదంతాల వినోద్, శంక ర్, గంబీర్, గులాబ్, సంతో ష్, ఉప సర్పంచులు సాగర్, కిసాన్ సెల్ మండల అధ్య క్షుడు గన్ శ్యామ్, ధైరావాన్, సుధంరెడ్డి, ఉప సర్పంచ్ లు సాగర్, సుదర్శన్, సురేందర్, దివాకర్,బేల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గోడే నానాజీ, విజయ్,విపిన్,వాబ్,తదితరులు ఉన్నారు.

## పరిస్థితుల కనుగుణంగా సహకరించాలి విద్యుత్

**ఎ ఈ రామ్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి )** రైతులకు మరియు విద్యుత్ వినియోగదారులకు ముఖ్య సమాచారం ప్రస్తుతం తగినంత వర్షపాతం లేకపోవడంతో రైతులు వ్యవసాయ బోర్లు, పంపుసెట్లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్ వినియోగం, విద్యుత్ లోడ్ గణనీయంగా పెరిగింది. అందువల్ల విద్యుత్ వ్యవస్థపై అధిక భారం పడకుండా, ఎల్ డి సి ( లోడ్ డిస్పాచ్ సెంటర్, హైదరాబాద్, వరంగల్) ఆదేశాల ప్రకారం రైతులకు 3 ఫేస్ విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుంది. 3- ఫేస్ సరఫరా సమయంలో ఎల్ సి ఎస్ ఇవ్వడం, 11కేవీ హెచ్ ఫ్యూస్ ఎల్ ఫ్యూస్ జంపర్ సమస్యలకు సంబంధించిన పూస్ స్ ఆఫ్ కాల్ పనులు చేపట్టడం సాధ్యం కాదు. ఎందుకనగా, ఇచ్చే త్రీఫేస్ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది.కావున ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు, అలాగే సాయంత్రం 3- ఫేస్ సరఫరా పూర్తయిన అనంతరం, పరిస్థితులను బట్టి ఫ్యూస్ స్ ఆఫ్ కాల్ ఎల్ సి ఎస్ పనులు చేపట్టడం జరుగుతుంది. రైతులు విద్యుత్ వినియోగదారులందరూ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకొని విద్యుత్ శాఖ సిబ్బందికి సంస్థకు సహకరించగలరని ఎం . రాంసింగ్ ఎ ఈ ఆపరేషన్స్ , ఖానాపూర్ అండ్ కడం టీజీన్ పీడీసీ తెలియజేశారు

# నేడు ఆదిలాబాద్ జిల్లా లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ)రాష్ట్ర అధ్యక్షుని పర్యటన



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తుడుం దెబ్బ రాష్ట్ర అ ధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ పర్యటించను న్నారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణ, ఆదివాసీ మార్చ్ కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సె ప్టెంబర్ 12వ తేదీన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.

**పర్యటన షెడ్యూల్:**

ఉదయం 9:00 గంటలకు కేస్లాపూర్ నాగోబా ఆలయం నాగోబా దర్శనం. ఉదయం 10:00 గంటలకు ఇంద్రవెల్లి అమరవీరుల స్తూ పంవద్ద నివాళులు. ఉదయం 11:00 గంటలకు సిరికొండ మండల కేంద్రంలో సెప్టెంబర్ 16న నిర్వహిం చనున్న ఆదివాసీ మార్చ్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయనున్నారు. మ ధ్యాహ్నం 12:00 గంటలకు ఇచ్చోడ మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం వ ద్ద ప్రెస్‌మీట్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటల కునేరడిగొండ మండల కేంద్రం ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతి నిధులతో కలిసి కరపత్రాల విడుదల కార్య క్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకుబోథ్ మండల కేంద్రంలో ఆదివాసీ తుడుం దెబ్బ డివిజన్, జిల్లా, మండల నాయకులతో సమావేశం అవుతారు.మధ్యాహ్నం 3:00 గంటలకు సోనాల మండల కేంద్రంలో పోస్టర్ల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 4:00 గంటలకు బజార్ హ త్నూర్ మండల కేంద్రం పోస్టర్లు, కరపత్రాల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5:00 గంటల కు గుడిహత్నూర్ మండలం -- కొమురం భీం విగ్రహం వద్ద పోస్ట ర్లు, కర పత్రాల విడుదల కార్యక్ర మంలో పాల్గొంటారు. అదే విధం గా, సమయ సందర్భా న్ని బట్టి ఇంద్రవెల్లి మండలంలోని మరికొన్ని గ్రామాల్లో నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను ప్రకటించను న్నారు. ఈ పర్యటనలో తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి





## టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 11 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లోని 220/132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి, శుక్రవారం పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా, లోడ్ పరిస్థితి, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాల పనితీరును సీఎండీ పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి రైతులకు అందుతున్న వ్యవసాయ విద్యుత్ సరఫరాపై వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా అక్కాపూర్ సబ్‌స్టేషన్‌కు కొత్తగా 160 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు.కాలిపోయిన 50 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినందున దాని పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకొని వ్యవసాయ రంగానికి నిరంతరాయ విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ట్రాన్స్‌ఫార్మర్‌పై అయినా అధిక లోడ్ నమోదైతే వెంటనే పరిస్థితిని సమీక్షించి అవసరమైన చోట అదనపు లేదా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సబ్‌స్టేషన్లలో సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా లైన్ క్లియరెన్స్ (ఎల్‌సీ)లు ఇవ్వకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు, పరికరాల వద్ద విధులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సీఎండీ స్పష్టం చేశారు. భద్రతా పరికరాలను వినియోగిస్తూ పనులు చేపట్టాలని, విద్యుత్ ప్రమాదాల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు. గణేష్ చతుర్థి సందర్భంగా వినాయక మండపాలు, నిమజ్జన కార్యక్రమాల వద్ద విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లకు సమీపంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్‌స్టేషన్లలోని కెపాసిటర్ బ్యాంకులను సమర్థంగా వినియోగించి పవర్ ఫ్యాక్టర్‌ను మెరుగైన స్థాయిలో నిర్వహించాలని సూచించారు. వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాల కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని సీఎండీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ జేఆర్ చవాన్, ఎస్ఈ రమేష్, డీఈలు నాగరాజు, తిలక్, వెంకట్రామయ్య, ఏఈలు సంజీవ్, వెంకటపతి రాజు, మల్లేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోనాల లో కన్నుల పండుగ మట్టి ఎద్దుల పండుగ



**సోనాల సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి )**సోనాల మండల కేంద్రం లోని ప్రతి సంవత్సరం పొలాల అమావాస్యను పురస్కరించుకొని బోడిగే రోజున సాయంత్రం మహర్ కుల సంఘం సభ్యులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తమ పెద్దలను గుర్తు చేసు కుంటూ మట్టి ఎద్దుల పండుగ శోభాయాత్ర హనుమాన్ మంది రం నుండి స్థానిక వాగు వరకు తీసుకువచ్చి నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ రాయితీ బియ్యా న్ని అక్రమంగా కొనుగోలు చే సి అధిక ధరలకు విక్రయం

**-- ఇద్దరు అరెస్ట్**

**15 బియ్యం బ్యాగులు.. 450 కిలోల పిడిఎస్ బి య్యం స్వాధీనం**

**మహారాష్ట్రకు తరలించి అధిక ధరకు విక్రయించేందు కు సిద్ధం**

**వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముగ్గురిపై కేసు నమోదు**

**వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో ప్రభుత్వ రాయితీ బియ్యా న్ని తక్కువ ధరకు కొనుగో లు చేసి అక్రమంగా నిల్వ ఉంచి అధిక ధరలకు విక్ర యిస్తున్న ఇద్దరు వ్యక్తులను 1 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితులు షైక్ అమన్ (23) అఫ్జర్, శాంతి నగర్, ఆదిలాబాద్. షైక్ జమీర్ (24) షైక్ సలీం, శాంతినగర్, =వషిశీతీంఱఅఅస్త లుగా గుర్తించి అరెస్ట్ చేశా రు.పరారీలో ఉన్న నిందితు దుతుఫెల్ జమీల్ షైక్ ఏ షైక్ సాహిల్, వాడికి గ్రామం, మహారాష్ట్ర కోసం గాలిస్తు న్నామని అన్నారు.వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్ తెలి యజేసిన వివరాల ప్రకారం అరెస్ట్ అయిన నిందితులు రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ ఉంచి, బ్యాగుల్లో నింపి అమాయక ప్రజలకు స్వచ్ఛమై న బియ్యమని నమ్మించి అధిక ధరలకు విక్రయిస్తున్న ట్లు విచారణలో వెల్లడైంది. అదేవిధంగా పరారీలో ఉన్న తుఫెల్ జమీల్ షైక్ ఏ షైక్ సాహిల్‌కు పిడిఎస్ బియ్యా న్ని విక్రయించి మహారాష్ట్రలో అధిక ధరకు అమ్మేందు కు సిద్ధంగా ఉంచినట్లు నిందితులు తెలిపారు. నింది తుల వద్ద నుంచి 15 బి య్యం బ్యాగులు, సుమారు 450 కిలోల పిడిఎస్ బియ్యం, విలువ సుమారు రూ.9,000/- స్వాధీనం చే సుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతు న్నాయి.పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం, అధిక ధరలకు విక్రయించడం చట్టవిరు ద్ధమ ని 1 టౌన్ సీఐ బి. సునీ ల్ కుమార్ తెలిపారు. ఇలాంటి అక్రమా లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాయల్ శంకర్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ




**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )**బీజేఎల్పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, రామారావు పవార్ పాటిల్, పైడి రాకేష్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి గన్ పార్క్ మీదుగా అసెంబ్లీ వరకు భారీ ట్రాక్టర్ నిరసన ర్యాలీని ర్వహించారు.

**ఫసల్ బీమా యోజన తక్షణ అమలుకు డిమాండ్**

పాయల్ శంకర్ డిమాండ్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ 'ప్రధా నమంత్రి ఫసల్ బీమా యోజన'ను రాష్ట్రంలో వెంటనే పునరుద్ధరించి, నష్ట పోయిన ప్రతీ రైతుకూ పరిహారం అందించాలని, అరకొరరుణ మా ఫీపైప్ప నిలదీత: రాష్ట్ర ప్రభుత్వం చేసిన రూ. 2 లక్షల రుణమాఫీ హామీ నెరవేరలేదని, అర్హులైన ప్రతి రైతుకూ వెంటనే సంపూర్ణ రుణమాఫీతో పాటు పంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

**పోలీసుల అడ్డంకిపై ఆగ్రహం**

గన్ పార్క్ నుండి అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేల ట్రాక్టర్ల ను గేటు వద్దే నిలువరించ డంపై పాయల్ శంకర్ నాయకత్వంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రైతుల గళాన్ని నొక్కడం ప్రభుత్వానికి సాధ్యం కాదని హెచ్చరించారు. సభలో రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తామన్నా రు. శాసనసభ వేదికగా రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామ ని బి జెవిఎల్ పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పష్టం చేశారు..

# విద్యార్థుల చేత పర్యావరణహిత మట్టి వినాయకులను తయారు చేసిన మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**ఖానాపూర్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )**రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి ) విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన బంకమట్టితో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు స్వయంగా తయారు చేశారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, ఆర్ట్ టీచర్ జాదవ్ ప్రకాష్ ల మార్గదర్శకత్వం లో విద్యార్థులు సమీపంలోని పొలాల నుంచి సహజమైన బంకమట్టిని సేకరించి, దానిని శుభ్రపరిచి, తమ సృజనాత్మక ఆలోచనలకు అనుగుణంగా వివిధ ఆకృతుల్లో వినాయక ప్రతిమలను రూపొందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యం, పర్యావరణ స్పృహ, ప్రకృతి పట్ల బాధ్యత వంటి విలువలను పెంపొందించడంతో పాటు, సంప్రదాయ పండుగలను పర్యావరణహితంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను గుర్తెరిగి వీటిని తయారుచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, తాము స్వయంగా తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలనే రాబోయే వినాయక చవితి పండుగ రోజున తమ తమ ఇళ్లలో ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తామని తెలిపారు. తాము తయారు చేసిన ప్రతిమలతో పూజలు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించినట్లుగా భావిస్తున్నామని విద్యార్థులు పేర్కొన్నారు.మట్టి వినాయకులను తయారు చేయడం ద్వారా "మట్టి విగ్రహాలు -- మన పర్యావరణానికి మేలు", "పండుగ ఆనందంతో పాటు ప్రకృతి పరిరక్షణ కూడా మన బాధ్యత" అనే సందేశాన్ని విద్యార్థులు సమాజానికి అందించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి, దానికి పర్యావరణ పరిరక్షణను జోడిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, ఆర్ట్ టీచర్ జాదవ్ ప్రకాష్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నరేందర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇటువంటి సృజనాత్మక, విలువలతో కూడిన కార్యక్రమాలు భవిష్యత్తులోనూ నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ చేతులతో తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను ప్రదర్శించారు.


# తెలంగాణ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

**జపాన్‌లో తెలంగాణ ఉపాధ్యాయుల అధ్యయన పర్యటన విజయవంతం**

**జపాన్ లో ప్రతిభ చాటిన మస్కాపూర్ హెచ్‌ఎం**

**జాడి శ్రీనివాస్**

**ఖానాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస్ నేతృత్వంలో 29 మంది ఉపాధ్యాయులు, ఎస్సీఈఆర్టీసభ్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులతో కూడిన బృందం జపాన్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎక్సపోషర్ విజిట్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజి ప్రోగ్రాము ను విజయవంతంగా పూర్తి చేసింది. ఇందులో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన పి.ఎం.శ్రీ ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గణిత బోధకులు జాడి శ్రీనివాస్ ప్రతిభ చాటారు. ఈ అధ్యయన పర్యటనలో భాగంగా బృందం జపాన్‌లోని ప్రముఖ విద్యాసంస్థలు, పాఠశాలలు, సాంకేతిక సంస్థలను సందర్శించి, అక్కడ అమలవుతున్న ఆధునిక విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించింది. ప్రముఖ విద్యాసంస్థల సందర్శన బృందం యూనివర్సిటీ అఫ్ తసుకుబ , చైయోడా యూనివర్సిటీ , ఓటసుక హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ తదితర విద్యాసంస్థలను సందర్శించింది. ఈ సందర్భంగా జపాన్‌లో అమలవుతున్న ఉన్నత విద్యా ప్రమాణాలు, ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనం చేసింది. రోబోటిక్స్, సాంకేతిక విద్యపై ప్రత్యేక అధ్యయనంజపాన్‌లో అభివృద్ధి చెందిన రోబోటిక్స్ పరిశోధనలు, సాంకేతిక విద్యా విధానాలు, ముఖ్యంగా తొక్యో కోసేన్ విధానంపై బృందం ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. పాఠశాల స్థాయి నుంచే సాంకేతికత, ప్రాక్టికల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఈ విధానాలు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లోనూ అన్వయించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని బృందం అభిప్రాయపడింది. జపాన్ జూనియర్ హైస్కూల్‌లో తెలంగాణ ఉపాధ్యాయుడి గణిత బోధన ఈ పర్యటనలో భాగంగా పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ మాస్కాపూర్ కు చెందిన గణిత ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ , జపాన్‌లోని ఒక జూనియర్ హై స్కూల్ లో 9వ తరగతి విద్యార్థులకు గణితాన్ని బోధించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా గణిత సమస్యలపై చర్చిస్తూ,



బ్లాక్‌బోర్డ్‌పై గణిత సూత్రాలు, సమస్యల పరిష్కార పద్ధతులను వివరించారు. భారతదేశం--జపాన్ విద్యా మార్పిడి కార్యక్రమంలో ఈ బోధనా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధిపై అధ్యయనం ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న నిట్స్ (నేషనల్ ఇన్స్టిట్యూటీ ఫర్ స్కూల్ టీచర్స్ అండ్ స్టాఫ్ డెవలప్మెంట్ ) కార్యక్రమాలను కూడా బృందం అధ్యయనం చేసింది. ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, శిక్షణ, ఆధునిక బోధనా నైపుణ్యాల పెంపుపై అక్కడ అమలవుతున్న విధానాలను బృందం పరిశీలించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం సమగ్ర విద్యా విధానాలు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం జపాన్‌లో అమలు చేస్తున్న కంప్యూటర్ ఆధారిత బోధన, సాంకేతిక సహాయక విద్యా విధానాలు, సమగ్ర విద్యా కార్యక్రమాలను బృందం ప్రత్యక్షంగా పరిశీలించింది. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల్లో స్వతంత్రత, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం బృందాన్ని విశేషంగా ఆకట్టుకుంది. అంతర్జాతీయ వేదికపై జాడి శ్రీనివాస్ పరిశోధనా పత్రం ప్రదర్శన పర్యటనలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో జాడి శ్రీనివాస్ తన రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్ ను అంతర్జాతీయ వేదికపై సమర్థవంతంగా ప్రదర్శించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న వినూత్న గణిత బోధనా విధానాలు, విద్యార్థుల ప్రతిభాభివృద్ధి, నైపుణ్యాల పెంపు, ఉత్తమ బోధనా పద్ధతులను ఆయన అంతర్జాతీయ వేదికపై వివరించారు. జే ఐ సి ఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా



పత్రం జాడి శ్రీనివాస్ చేసిన పరిశోధనా పత్ర ప్రదర్శనను, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉత్తమ గణిత బోధనా విధానాలను అభినందిస్తూ జిస్ (జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ సెంటర్ ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఽ మేనేజింగ్ డైరెక్టర్ ఆకా తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికొలాస్ కలిసి జాడి శ్రీనివాస్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంతర్జాతీయ విద్యా వేదికపై తెలంగాణ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడి ప్రతిభను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం ఈ అధ్యయన పర్యటనలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా జాడి శ్రీనివాస్ ను బృంద సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ పాఠశాలల్లో ఉత్తమ విధానాల అన్వయం జపాన్ అధ్యయన పర్యటన ద్వారా పొందిన అంతర్జాతీయ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అన్వయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటన ద్వారా తెలంగాణ విద్యావ్యవస్థలో సాంకేతికత ఆధారిత బోధన, ప్రాక్టికల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి, సమగ్ర విద్యకు మరింత ప్రాధాన్యత కల్పించేందుకు విలువైన అంతర్జాతీయ అనుభవం లభించిందని పేర్కొన్నాయి.

# ఆదిలాబాద్‌కు ఐటీ పరిశ్రమలను తీసుకురావడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలి

**ఐటీ టవర్ ప్రారంభంతో పాటు కంపెనీలను**

**ఆకర్షించే విధానాలు అవసరం**

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** తెలంగాణ శాసన సభలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి సం బంధించి పలు కీలక అంశా లను ప్రభుత్వం దృష్టికి తీ సుకువచ్చారు. ఆదిలాబాద్‌లో నిర్మించిన ఐటీ టవర్‌ను వెంటనే ప్రారంభించాలని ం ష్ట్ర ఐటీ శాఖ మంత్రిని ఎమ్మెల్యే కోరారు. అయితే కేవలం ఐటీ టవర్‌ను నిర్మిం చి ప్రారంభించడం ద్వారా మాత్రమే ఆదిలాబాద్‌కు ఐటీ కంపెనీలు రావడం సాధ్యం కాదని ఆయన పేర్కొ న్నారు. ఐటీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రత్యేక వి ధానాలు, ప్రోత్సాహకాలు అవసరమని స్పష్టం చేశారు. హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకు దూరంగా ఉ న్న ఆదిలాబాద్ వంటి రిమోట్ ప్రాంతాలకు ఐటీ కంపెనీ లను తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఇన్సెంటివ్ పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ ఐటీ టవర్‌లో కార్య కలాపాలు ప్రారంభించే కంపెనీలకు సబ్సిడీలు, ఉచిత/ రాయితీ క్లౌడ్ డేటా సదు పాయాలు వంటి ప్రోత్సాహకాలను అందించాలని కోరారు. దీనివల్ల స్థానిక ఇంజినీర్లు, యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆదిలాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. డేటా సెంటర్ వంటి ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు అందు బాటులోకి వస్తే ఐటీ, టెక్నా లజీ ఆధారిత సంస్థలను ఆదిలాబాద్‌కు ఆకర్షించే అవకాశం మరింత పెరుగు తుందని అన్నారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు సుమారు 350 కిలోమీటర్ల దూరం ఉన్న నేపథ్యంలో స్థానిక విద్యార్థులు ఇంజినీరింగ్ విద్య కోసం దూర ప్రాంతా లకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందువల్ల ఆదిలాబాద్ లో ప్రభుత్వ ఇంజినీరింగ్ క ళాశాలను ఏర్పాటు చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. ఆదిలాబాద్‌లో ఐటీ టవర్, డేటా సెంటర్, ఇంజినీరింగ్ విద్యా సంస్థలను సమగ్రంగా అభివృద్ధి చేస్తే ఉత్తర తెలం గాణలో ఒక కొత్త ఐటీ ఎకో సిస్టమ్‌ను నిర్మించవచ్చని, స్థానిక యువతకు నైపు ణ్యాభివృద్ధి, ఉపాధి అవకా శాలు కల్పించవచ్చని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలి పారు. ఆదిలాబాద్‌ను కేవలం ఐటీ టవర్



ఉన్న ప్రాం తంగా కాకుండా, ఐటీ, టె క్నాలజీ పరిశ్రమలకు అను కూలమైన గమ్య స్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణా ళిక రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రహదారిపై బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ట్రాన్స్‌జెండర్ అరెస్ట్

**జామ్డాపూర్ రోడ్డు వద్ద వాహనాలను అడ్డగించి డబ్బులు డిమాండ్**

**కేసు నమోదు చేసిన ఆదిలాబాద్ రూరల్ పోలీసులు**

**ఆదిలాబాద్ రూరల్ ఎస్సై విష్ణువర్ధన్**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి )** శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జామ్డాపూర్ రోడ్డు వద్ద వాహనాలను అ డ్డగిస్తూ ప్రయాణికుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదిలా బాద్ రూరల్ ఎస్ఐ వి. వి ష్ణువర్ధన్, సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరు కున్నారు. అక్కడ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న మెహెక్ ఖాన్ ఏ సోను (26)లి ఆరిఫ్ ఖాన్, భుక్తాపూర్, ఆ దిలాబాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ప్రజా రహదారులపై వాహనాలను అడ్డగించి బ లవంతంగా డబ్బులు డి మాండ్ చేసే వారిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూ చించారు. బలవంతంగా డబ్బులు వసూలు చేసే వా రిపై చర్యలు తప్పవని హె చ్చరించారు.

## మహిళపై అసభ్య ప్రవర్తన కు యత్నం.. అడ్డుకున్న భ ర్తపై దాడి

**కేశవపట్నంలో ఘటన**

**ఐదుగురిపై కేసు నమోదు**

**దాడిలో భర్తకు తలకు తీవ్ర గాయం.. చికిత్స అనంతరం ఫిర్యాదు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న ఇచ్చోడ పో లీ సులు**

**ఇచ్చోడ రూరల్ సిహెచ్ ఓ రమేష్**

**ఇచ్చోడ, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి )** కేశవపట్నం గ్రామానికి చెందిన నిందితులుఎ1) షేక్ సలీం,ఎ2) షేక్ రషీద్, ఎ3) సోహె ల్,ఎ4) షేక్ హనీఫ్, ఎ5) షేక్ ఇద్రిస్ ల పై కేసు నమోదు చేసిన ట్లు సి ఐ సి హెచ్ రమేష్ తెలిపారు. ఇ చ్చోడ మండలం కేశవ పట్నం గ్రామంలో మహిళపై అసభ్య ప్రవర్తనకు పాల్ప డేందుకు ప్రయత్నించి, అడ్డుకున్న ఆమె భర్తపై దాడికి పాల్పడిన ఘటనలో ఐదు గురిపై ఇచ్చోడ పోలీస్ స్టేష న్‌లో కేసు నమోదు చేసిన ట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సి హెచ్. రమేష్ తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం సమయంలో బాధిత మహిళ ఇంటి వద్ద బట్టలు ఉతు కుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన షేక్ సలీం ఇంట్లోకి ప్రవేశించి ఆమె చేయి పట్టుకొని కిందకు తోసి, బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకునేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదు లో పేర్కొంది. బాధితురాలు కేకలు వేయడంతో ఆమె భర్త ఇంట్లోకి రావడంతో సలీం అక్కడి నుంచి వెళ్లకుండా ఆమెభర్తతో వాగ్వాదా నికి దిగినట్లు తెలిపారు. అనంతరం సలీం బంధువులుగా పే ర్కొన్న మరో నలుగురు అక్కడికి చేరుకుని బాధితు రాలి భర్తపై కర్రలు, రాళ్లతో దాడి చేసినట్లు ఫిర్యాదు అం దింది. ఈ ఘటనను అడ్డు కునేందుకు కుటుంబ సభ్యు లు, బంధువులు ప్రయత్నిం చగా వారిని దుర్భాషలాడు తూ చేతులతో దాడి చేసిన ట్లు తెలిపా రు. ఈ దాడిలో బాధితురాలి భర్తతలకు రక్త గాయాలు కావడంతో ఆసు పత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స అనంత రం బాధితురాలు పోలీసు లను ఆశ్రయించడంతో ఫి ర్యాదు స్వీకరించి కేసు న మోదు చేశారు.ఫిర్యాదు ఆధారంగా బిఎన్ఎస్ సెక్ష న్ల 64 తీ/ఒ 62, 109, 115 (2), 296(ఎ), 329(3) 190 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న ట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సి హెచ్. రమేష్ తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తులో వెల్ల డిస్తామని, చట్ట ప్రకారం తదు పరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా దిశా నిర్దేశం**





**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )** ఈ నెల 17న నిర్వహించ నున్న 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వేడుకల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఈ నెల 17 న క లెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవ ప్రధాన వేడుకలు జరుగుతాయని, ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు తెలిపా రు. కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను, ప్రొటోకాల్, వీఐపీ ఆహ్వానం, డయాస్ ఏర్పాట్లను ఆర్డీవో, తహసీల్దార్లు సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేదిక పూల అలంకరణ, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచడం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, శాంతి భద్రత, బందోబస్తు ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను పకడ్బం దీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, డీఆర్వో ప్ర వంతి, జడ్పీ సీఈవో రవి, పర్యవేక్షకురాలు శైలజతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల గ్రంథాలయంలో పనిచేసి పదవి విరమణ పొందిన లైబ్రేరియన్ రాజా రామ్ కు సన్మానం



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** ఇటీవల గ్రంథాలయంలో లైబ్రేరియన్ గా పని చేసి పదవి విరమణ పొందిన లక్ష్మణ చాంద మండల కేంద్రానికి చెందిన లైబ్రేరియన్ రాజారామ్ ను మండల విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు శు క్రవారం రోజున శాలువా పూలమాలతో సన్మానించారు. గ్రంథాలయంలో పనిచేసిన లైబ్రేరియన్ రాజారామ్ విద్యార్థులకు పుస్తక పఠనం లో మంచి సేవలను అందించి నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అవినాష్, ఉపాధ్యక్షులు పరమేష్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవి, సభ్యులు భిక్కనూరు రాజు, ఏలేశ్వరం గంగాధర్, నారాయణ, శేషాద్రి, రాజు, అభిషేక్, నవీన్, రాము, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్మించిన నూత న లేబర్ ఫెసిలిటేషన్ కేంద్ర భవనాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పి లుపునిచ్చారు. శుక్రవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృ హం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్మిక సంక్షేమ స హాయ కేంద్రాన్ని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాం డవ్య, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలు వర్చువల్ విధానంలో అధికారికంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అ నూషా తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్మించిన నూతన లేబర్ ఫెసిలిటేషన్ కేంద్ర భవనాన్ని జిల్లాలో ప్రా రంభించుకోవడం జరిగిందని, పూర్తిస్థాయిలో కార్మికులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఆర్అండ్‌బీ అధికారుల సహకారంతో వి వాదాలు లేని స్థలాన్ని ఎంపిక చేసి నాణ్యతతో నిర్మాణం పూర్తి చేశామ న్నారు. ధాన్యం, పత్తి కొనుగోలు సీజన్ల లో రాత్రింబవళ్లు శ్రమిస్తు న్న రై తులకు, యంత్రాంగానికి అండగా నిలుస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇ స్తామని స్పష్టం చేశారు. భ వన నిర్మాణం పూర్తికావడం మాత్రమే కాకుండా, దాని నిరంతర నిర్వహణ కీలకమని సూచించారు. అధికారు లు, కార్మిక సంఘాల నాయ కులతో త్వరలోనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగా నిత్యం సేవలు అం దుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రెడ్డి, అసిస్టెంట్ లేబర్ అధికారులు రాజలింగం, వినోద్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, కౌన్సి లర్ కలాల శ్రీనివాస్, కార్మిక సంఘం నాయకులు రాజు, కార్మికులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివసేన గ్రేటర్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

హైదరాబాద్ : శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు 'గణేష్ గౌటె' జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్, యాదగిరి, కృష్ణ, భరత్, హజార్, సంతోష్, రాము తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల శ్రేణులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటర్లకు మరో అవకాశం.. 12, 13న ప్రత్యేక క్యాంపెయిన్

**హియరింగ్‌కు హాజరుకాని వారు దస్తావేజులతో సంప్రదించాలి**

**శంకర్‌పల్లి, :-** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఎస్ఐఆర్‌కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన ఓటర్ల కోసం ఈనెల 12, 13 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొనగా, కొంతమంది ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మిగిలిన ఓటర్లు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన దస్తావేజులతో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6, ఓటరు వివరాల్లో సవరణల కోసం ఫారం-7, 8లను సమర్పించాలని కోరారు.

## లడ్డూ వేలంలో 'సోను భాయ్' హవా.. వరుసగా 7 సార్లు దక్కించుకుని రికార్డు!

**హైదరాబాద్, :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగే లడ్డూ వేలంపాటల్లో హరిబౌలి డివిజన్‌కు చెందిన ప్రముఖ నేత 'సోను భాయ్' (రాకేశ్ గైక్వాడ్) తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వరుస విజయాలతో గణనాథుడి ప్రసాదాన్ని దక్కించుకుంటూ ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన వివరాల ప్రకారం.. సోను భాయ్ 2019 నుంచి 2024 వరకు వరుసగా లడ్డూ వేలంలో విజేతగా నిలిచారు. తాజాగా మరోసారి లడ్డూను కైవసం చేసుకుని, డబుల్ హ్యాట్రిక్‌తో కలిపి మొత్తం 7 సార్లు విజేతగా నిలిచారు. ఇప్పటివరకు ఆయన మొత్తం రూ.1,72,000 వెచ్చించి స్వామివారి లడ్డూ ప్రసాదాలను దక్కించుకోవడం విశేషం.భక్తిభావం, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే సోను భాయ్ గణేశ్ ఉత్సవాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా లడ్డూ వేలాల్లో విజయం సాధించడం ఆ గణనాథుడి కృప, ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యమైందన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగుతూ, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో హరిబౌలి డివిజన్‌లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన భారత్ సేవా సహకార ఫోరం

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తెలంగాణ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ సౌజన్యంతో చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు మురళి ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం మున్సిపల్

# వినోదం చర్య విధ్వంసానికి మూలం

**80S ఫొటో ట్రెండ్.. తస్మాత్ జాగ్రత్త!**

**సరదా కోసం ఫొటో ఇస్తే, సర్వం కోల్పోవాల్సిందే వ్యక్తిగత గోప్యతకు ముప్పు!**

**ఏఐ మోజులో ముఖచిత్రాన్ని తెలియని వారికి అప్పగింత తదుపరిచిక్కుల్లో**

**అందమైన ఫొటో కోసం, ఆరాటం చిక్కుల్లో పద్దాక పోరాటం**

**ససే మీరా నమ్మొద్దు అంటున్న పోలీస్ శాఖ**

**ఏ ఐ లో పడితే ఇక ఏ వన్ మోసాలే**




**ఖానాపూర్, సెప్టెంబరు 11 (ప్రజా జ్యోతి )** అత్యాశకు ఆనందానికి వినోదానికి ప్రజలు అలవాటు పడి సంబంధంలేని ఆన్లైన్ వివిధ యాప్లను సబ్స్క్రైబ్ చేసుకొని సమస్యల్లో చిక్కుకొని సంకనాకి పోవద్దని తెలంగాణ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్ వస్తే చాలు.. నెటిజన్లు ఆసక్తిగా అనుస రిస్తుండగా ప్రస్తుతం '80ం ఫొటో ట్రెండ్' వైరల్‌గా మారింది. సాధారణ ఫొటోలను ఏఐ టూల్స్‌లోకి అప్‌లోడ్ చేసి 1980ల నాటి హెయిర్‌స్టైల్,దుస్తులు, స్టూడియో లైటింగ్, పాతకాలపు ఫిల్మ్ లుక్‌తో మార్చుకుని సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. దీనికి హోదాలో వయస్సుతో సంబంధం లేకుండా కార్పొరేషన్ బిజినెస్ వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉద్యోగ ఉపాధ్యాయ మేధావి బృందాలతో పాటు యువత సాంప్రదాయ కుటుంబాలు సైతం ఏఐ మోజులో పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు అయితే సరదాగా కనిపించే ఈ ట్రెండ్ వెనుక వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ప్రమాదాలు ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఏఐ యాప్‌లు, వెబ్‌సైట్లలో ఫోటోలు అప్‌లోడ్ చేసే ముందు వాటి విశ్వసనీయత, గోప్యతా నిబంధనలు పరిశీలించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఎ ఐ మోజులోఫొటోతో పాటు అందులో కనిపించే ఇతర వివరాలు కూడా డిజిటల్ సమాచారంగా మారే అవకాశం ఉన్నందున తెలియని యాప్‌లకు వ్యక్తిగత చిత్రాలను ఇవ్వకపోవడమే మంచిదంటున్నారు. దీనివల్ల ముఖాలను దేశ విదేశా క్రైమ్ లో ఆధార్ కార్డు ఆసరా చేసుకుని ముకార విందాలను అతికించి క్రైమ్ బ్లాక్ మైలింగ్ చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని తెలంగాణ పోలీస్ శాఖ ఆ జిల్లాలు డివిజన్ సర్కిల్ మండల స్థాయి పోలీస్ శాఖలో సైతం హెచ్చరికలు ఆయా ప్రాంతాల్లో చేస్తున్న విషయాన్ని ప్రజలు సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం ఉందని డిజిపి స్థాయి నుండి ఎస్పీ ఎస్పీ డిఎస్పి సర్కిల్ ఎస్సై స్థాయిల వరకు పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు ఇప్పటికే వివిధ ఆన్లైన్ మోసాల్లో భాగంగా హిజి మని పేరా లోన్ల పేరా డైరెక్ట్ గా వాట్సాప్ లో పి ఎం సి ఎం హోమ్ మినిస్టర్ పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఏరా మోసాలు చేస్తున్న సంఘటనలు ప్రజలు మర్చిపోరాదని హెచ్చరిస్తున్నారు ముఖ్యంగా పిల్లలు, కుటుంబ సభ్యుల ఫొటోలు, ఇంటి లోపలి దృశ్యాలు, గుర్తింపు పత్రాలు కనిపించే చిత్రాలను ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లలో అప్‌లోడ్ చేయకుండా జాగ్రత్త పడాలన్నారు సోషల్ మీడియాలో వైరల్ అవుతోందన్న కారణంతో ప్రతి ట్రెండ్‌ను వెంటనే అనుసరించాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి ఫొటోను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు అందించిన తర్వాత దాని డిజిటల్ కాపీలు ఎక్కడికి చేరతాయో, భవిష్యత్తులో ఎలా ఉపయోగించబడతాయో పూర్తిగా తెలుసుకోవడం కష్టమని చెబుతున్నారు. ఈ మేరకు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైబర్ నేరాలపై పోలీసులు తరచూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఆప్ తో సెలబ్రిటీలు ప్రజాప్రతినిధులు సరదాకు వాడుకోవడాన్ని ప్రజలు వీటిని ఆసరాగా చేసుకొని వినియోగించుకొని మోసపోతే సెలబ్రిటీలకు ప్రజా ప్రతినిధులకు భద్రత కల్పించినంత సులభంగా ప్రజలకు కలగదని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ మేరకు జిల్లా డివిజన్ మండల పట్టణ గ్రామస్థాయిలో సైతం పోలీసులు తమ వంతు బాధ్యతగా అపరిచిత లింకులు క్లిక్ చేయడం, ఓటీపీలు చెప్పడం, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు. అలాగే ఇటీవల కొత్తగా వస్తున్న ఏఐ ట్రెండ్‌ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. ట్రెండ్ వస్తుంది.. పోతుంది. కానీ ఒకసారి వ్యక్తిగత సమాచారం బయటకు వెళ్తే దాని ప్రభావాన్ని పూర్తిగా నియంత్రించడం కష్టం. అందుకే వైరల్ కావాలనే తొందరలో గోప్యతను కోల్పోవద్దని పోలీస్ శాఖ తో పాటు నిపుణులు సూచిస్తున్నారు. ఏఐ ఫోటో ట్రెండ్ అనుసరించే ముందు ఒకటికి పలుమార్లు ఆలోచించి, అందమైన ఫొటో కోసం భద్రతను పణంగా పెట్టి భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దని పలువురు విశ్లేషకులు మేధావులు పోలీస్ శాఖ తో పాటు వివిధ ప్రభుత్వ అధికారులు సైతం సూచిస్తున్నారు

## రైతులు పంట నమోదు తప్పక చేయించుకోవాలి

**పొలాల వద్ద అందుబాటులో ఉండి సరైన వివరాలు అందించాలి**

**చేవెళ్ల :-** ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించి, రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్‌తో పాటు ఇతర వివరాలను నమోదు చేయనున్నట్లు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు తెలిపారు. పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేయనున్నందున రైతులు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చిన సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సాగు చేసిన పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు -- 9553009613ను సంప్రదించవచ్చు.

## బీసీల హక్కుల పరిరక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలి:

**గుజ్జ సత్యం**

**స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకై డిమాండ్**

**బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌కు వినతిపత్రం అందజేత**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, రంగు బాలలక్ష్మిలను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీల ప్రధాన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై శాస్త్రీయ గణాంకాలు సేకరించేందుకు సమగ్ర కులగణన చేపట్టాలని, తద్వారా పటిష్టమైన సంక్షేమ విధానాలకు రూపకల్పన